

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

శుక్రవారం 26 సెప్టెంబర్ 2025 పేజీలు 8


## పేద ప్రజలకు నాణ్యమైన వైద్యం

### - ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



**మహబూబ్‌నగర్ బ్యూరో, మేజర్‌న్యూస్:** నాణ్యమైన వైద్యం పేదప్రజలకు అందిస్తాం అని స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. అందులో భాగంగా జిల్లా కేంద్ర ప్రధాన ఆసుపత్రిలో వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. గురువారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లా అసుపత్రిలో ఎంఆర్ఐ, క్యాథ్ ల్యాబ్, ఇన్స్ట్రుమెంట్స్ ఏర్పాటు కోసం 18 కోట్ల 76 లక్షల, 80 వేల రూపాయలు మంజూరు అయినట్లు ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి లో ఎన్నో సంవత్సరాలుగా అందుబాటులో లేని ఎంఆర్ఐ, క్యాథ్ ల్యాబ్, ఇన్స్ట్రుమెంట్స్ కోసం ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ దృష్టికి తీసుకువెళ్ళగా, మంత్రి వెంటనే మహబూబ్ నగర్ జనరల్ ఆసుపత్రిలో అవసరమైన ఎంఆర్ మరియు క్యాథ్ ల్యాబ్ ఇన్స్ట్రుమెంట్స్ ఏర్పాటు కోసం 18 కోట్ల 76 లక్షల, 80 వేల రూపాయలు మంజూరు చేస్తూ జిఓను కాపీని పంపించారని ఆయన చెప్పారు. గత 20 నెలలుగా విద్య పైన దృష్టి పెట్టామని, విద్య ఎంతో ప్రాధాన్యత రంగమని ప్రజల్లో కూడా అవగాహన కల్పించడంలో సఫలీకృతం కావడం జరిగిందన్నారు. ఇక నియోజకవర్గం లో వైద్యం పైన ప్రత్యేక దృష్టి సారించినట్లు ఆయన చెప్పారు. ప్రభుత్వ ఆసుపత్రి కి వచ్చే పేద ప్రజలకు నిజాయితీ తోటి, చిత్తశుద్ధి తోటి నాణ్యమైన వైద్యం అందించాలని నిర్ణయం తీసుకున్నామన్నారు. రెండు రోజుల క్రితం మహబూబ్‌నగర్ ఎంపి డికె అరుణతో కలిసి డిల్లీలో కేంద్ర రైల్వే శాఖ సహాయ మంత్రి సోమన్నని కలిసి రైల్వే ఓవర్ బ్రిడ్జిలు నిర్మించాలని కోరామని, మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో మూడు లక్షల జనాభా దాటిందని, నగరంలో రైల్వే ఓవర్ బ్రిడ్జిలు లేకపోవడం వల్ల నగరంలో ట్రాఫిక్ రద్దీగా ఉందని దానివలన అన్ని రంగాల్లో ఉండే ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని మంత్రి దృష్టికి తీసుకుపోగా మహబూబ్ నగర్ నగరం లోని టిడి గుట్ట, తిమ్మసాన్ పల్లి, బోయపల్లి గేట్ రైల్వే గేటు వద్ద రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జిలను 100% కేంద్ర ప్రభుత్వ నిధులతో త్వరితగతిన పూర్తి చేస్తామని మంత్రి హామీ ఇచ్చారని ఆయన గుర్తు చేశారు. ఇట్టి విషయంలో ఎంపి, కేంద్రమంత్రిని ఎప్పటికప్పుడు కలిసి ఫాలో అప్ చేస్తారని ఆయన తెలిపారు. రాజకీయ నాయకులు అధికారులు సమన్వయంతో పనిచేస్తేనే ప్రజలకు సంక్షేమ పథకాలతో పాటు నియోజకవర్గంలో అభివృద్ధి సాధ్యమని ఆయన స్పష్టం చేశారు. ఎవరైనా అధికారుల పైన దౌర్జన్యం చేసినా, వారిపైన దుర్భాషలాడిన సహించేది లేదని, ఇది మన మహబూబ్ నగర్ సంస్కృతి కాదని ఆయన హెచ్చరించారు. శాంతిభద్రతలకు భంగం కలిగించే వ్యక్తులు పైన తీవ్రమైన పరిణామాలు ఉంటాయన్నారు. నగరంలో శాంతిభద్రతలకు భంగం కలిగించే వారిపై చర్యలు ఉంటాయి అని హెచ్చరించారు. శాంతి యుతంగా ఉన్న మహబూబ్ నగర్ నగరంలో శాంతికి విఘ్నం కలిగించే వ్యక్తులు ఎవరైనా నిర్దాక్షిణ్యంగా చట్టం తన పని తాను చేసుకోబోతుందని అన్నారు. ఇట్టి విషయంలో ఎలాంటి రాజకీయ జోక్యం ఉండదని స్పష్టం చేశారు. విలేకరుల సమావేశంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, జిల్లా ఒలింపిక్ సంఘం అధ్యక్షులు ఎన్ పి వెంకటేష్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, హన్వాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వి.మహేందర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బెనహర్, గంజి ఆంజనేయులు, సతీష్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు ఖాజా పాషా, రాషెద్ ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

## ఇండోర్ స్టేడియంను ప్రజలు సద్వినియోగం చేసుకునేలా అన్నిరకాల సదుపాయాలు కల్పించాలి

### - జిల్లా కలెక్టర్ ఆదర్ష్ సురభి



**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్:** జిల్లా కేంద్రంలో ప్రజల ఆరోగ్యం కోసం అందుబాటులోకి తెస్తున్న ఇండోర్ స్టేడియాన్ని ప్రజలు సద్వినియోగించుకునేలా అన్ని రకాల సదుపాయాలను కల్పించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. వనపర్తి పట్టణంలో జిల్లా కలెక్టర్ నిధులతో ఇండోర్ స్టేడియంలో చేస్తున్న పునరుద్ధరణ పనులను గురువారం కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేడియంలో నూతన బ్యాడ్మింటన్ కోర్ట్, క్యారమ్స్, టేబుల్ టెన్నిస్, జిమ్ గదుల్లో కల్పించిన సదుపాయాలను పరిశీలించి, ప్రజల వినియోగానికి అవసరమైన ఏర్పాట్లపై జిల్లా క్రీడల యువజన అధికారి, పంచాయతీరాజ్ కార్యనిర్వాహక ఇంజనీర్ కు సూచనలు చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలు సమర్థవంతంగా స్టేడియాన్ని ఉపయోగించుకునేలా అన్ని రకాల సదుపాయాలను కల్పించాలని ఆదేశించారు. ఇండోర్ స్టేడియం పునరుద్ధరణ పనులు పూర్తయిన వెంటనే ప్రారంభించేందుకు సిద్ధం చేయాలన్నారు. ఇండోర్ స్టేడియంలో అందరినీ ఆకట్టుకునే విధంగా భారత క్రీడాకారుల చిత్రాలు ఆటలకు సంబంధించిన చిత్రాలను పెయింటింగ్ వేయించాలన్నారు. యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించడానికి, ముఖ్యంగా బ్యాడ్మింటన్‌తో పాటు ఇతర ఇండోర్ గేమ్స్‌కి ప్రోత్సాహం అందించడానికి ఈ స్టేడియం కేంద్ర బిందువుగా మారాలని ఆయన పేర్కొన్నారు. క్రీడాకారుల సౌకర్యార్థం సరైన మెయింటెనెన్స్, సీటింగ్, లైటింగ్‌తో పాటు అవసరమైన అన్ని సదుపాయాలను కల్పించేందుకు ఇంజినీరింగ్, క్రీడా శాఖ అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ సూచించారు. వీలైనంత త్వరగా అన్ని అవసరమైన సౌకర్యాలను అందుబాటులోకి తెచ్చి ప్రారంభానికి సిద్ధం చేస్తామని అధికారులు బదులిచ్చారు. డివైఎస్వో సుధీర్ రెడ్డి, పంచాయతీరాజ్ కార్యనిర్వాహక ఇంజనీర్ మల్లయ్య, తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

## నూతన గ్రంథాలయ భవనానికి భూమిపూజ చేసి పనులు ప్రారంభించిన ఎంపీ, ఎమ్మెల్యే



**అచ్చంపేట మేజర్‌న్యూస్:** అచ్చంపేట నియోజ కవర్గం బల్మూరు మండల కొండనాగుల గ్రామ సమీపంలో నూతన టీపీసీసీ ఉపాధ్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి జిల్లా గ్రంథాలయ చైర్మన్ గంగాపురం రాజేందర్ తో కలసి గ్రంథాలయ భవన భూమి పూజ, శంకుస్థాపన చేశారు. ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ నిరుపేద గిరిజన విద్యార్థులకు కార్పొరేటు స్థాయిలో విద్యను అందించేందుకు సీఎం రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని, విద్యార్థిని విద్యార్థులకు అవసరపడే డిజిటల్ లైబ్రరీ వసతులను కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తుందన్నారని అన్నారు. డిజిటల్ గ్రంథాలయ సౌకర్యం అందుబాటులో లేక విద్యార్థిని విద్యార్థులు తీవ్ర ఆందోళన చెందారన్నారని, కామన్ ఎంట్రెన్స్ టెస్టులతో పాటు అన్ని రకాల పోటీ పరీక్షలకు సంబంధించిన స్టడీ మెటీరియల్ డిజిటల్ లైబ్రరీల్లో అందుబాటులో ఉంటాయని సూచించారు.డిజిటల్ లైబ్రరీలు ప్రైమరీ, సెకండరీ ఎడ్యుకేషన్‌తో పాటు గ్రాడ్యుయేట్ స్టూడెంట్స్‌కు ఎంతగానో ఉపయోగకరంగా ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో అచంపేట్ మార్కెట్ ఛైర్మెన్ రజిత మల్లేష్, బల్మూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్ రెడ్డి వెంకట్ రెడ్డి, బల్మూరు మండల్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాంప్రసాద్ గౌడ్, డిసిసి ప్రధాన కార్యదర్శి కాశన్న యాదవ్,యువజన కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షుడు క్యామా మల్లయ్య, ఆర్డీవో మాధవి, కిసాన్ సెల్ అధ్యక్షుడు ఖదీర్,తాజా మాజీ సర్పంచ్ శ్రీనివాసులు, ఉపాధ్యక్షుడు మషన్న, ప్రధాన కార్యదర్శి సంపంగి రమేష్, గ్రామ పెద్దలు శ్రీపతి రావు, మహిళా కాంగ్రెస్ నాయకురాలు పద్మ, రామస్వామి గౌడ్, బుచ్చన్న, గ్రామ అధ్యక్షుడు మహమూద్,పంచాయతీ కార్యదర్శి మధు,కార్యదర్శి ఆనంద్ గౌడ్, మండల ఉపాధ్యక్షుడు యూత్ కాంగ్రెస్ మహేష్, సుభాష్,ఉన్నత అధికారులు మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## మద్దూరు సీహెచ్ సీలో ప్రత్యేక వైద్య సేవలు అందించాలి

### - జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్



**మద్దూరు మేజర్ న్యూస్ :** మద్దూరు ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రంలో సాధారణ వైద్య సేవలతో పాటు ఆర్థోపెడిక్, ఈఎన్ టీ, ఆప్తమాలాజీ లాంటి ప్రత్యేక వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశించారు. గురువారం మద్దూరు సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలోని గైనిక్, పీడియాట్రిక్, ల్యాబ్, మేల్ వార్డ్, ఫార్మాసిస్ట్, ఆపరేషన్ థియేటర్, ఇంజెక్షన్ గది, జనరల్ వార్డు, డ్రగ్ స్టోర్ గదులను పరిశీలించారు. చిన్న పిల్లల వార్డులో చికిత్స పొందుతున్న పలువురు చిన్నారులు తల్లులతో కలెక్టర్ మాట్లాడి ఆ చిన్నారుల ప్రస్తుత ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. చిన్నారుల వైద్య సేవల పట్ల అప్రమత్తంగా ఉండాలని వైద్య సిబ్బందికి ఆమె సూచించారు. మద్దూరు సామాజిక ఆరోగ్య కేంద్రం ఒక మోడల్ కేంద్రంగా ఉండాలని ఆస్పత్రిలో వారానికి రెండు రోజులు ఆర్థోపెడిక్, ఈఎన్ టీ వైద్య నిపుణులను పిలిపించి వైద్య సేవలు అందించాలన్నారు. గురువారం ఆస్పత్రిలో అందుబాటులో ఉన్న అర్థో వైద్య నిపుణునితో మాట్లాడి అర్థోకు సంబంధించిన రుగ్మతలతో ఎంత మంది రోగులు వస్తున్నారని వాకబు చేశారు. వచ్చే నెల నుంచి ఆర్థోపెడిక్, ఈఎన్‌టీ సేవలతో పాటు ఆప్తమాలాజీ వైద్య సేవలు అందుబాటులో ఉండేటట్లు చూడాలని సూపరింటెండెంట్ డాక్టర్ మల్లికార్జున్‌కు కలెక్టర్ సూచించారు. అలాగే ఆస్పత్రికి మంజూరైన ఎక్స్‌రే యూనిట్‌ను తొందరగా ప్రారంభించాలని ఆదేశించారు. ఆస్పత్రి రెండో అంతస్తులో వినియోగంలో లేని రెండు విశాలమైన వార్డులలో ఫ్లోరింగ్ పనులను కాడానిధులనుంచి పూర్తి చేయించేందుకు ప్రతిపాదించాలని కలెక్టర్ చెప్పారు. అలాగే ఆస్పత్రిలోని వార్డుల్లో నేమ్ బోర్డులను మార్చి, ఏ వార్డులో ఏ విభాగం వైద్యులు ఉంటారని తెలిపేలా బోర్డులు ఏర్పాటు చేయించాలని, ఆస్పత్రి లో లో ఓల్టేజి సమస్యను వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంవో పావని, ఆస్పత్రి వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఆత్మీయత, ఆధ్యాత్మికత, సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ

## - ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి
## - మహిళలు, యువతులతో కలిసి బతుకమ్మ ఆడిన ఎంపి, ఎమ్మెల్యే సతీమణి, జిల్లా కలెక్టర్





**మహబూబ్‌నగర్, వేంజర్ న్యూస్ :** ఆత్మీయత, ఆధ్యాత్మికత, సంస్కృతి సాంప్రదా యాలకు ప్రతీక బతుకమ్మ పండుగ అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. నాల్గవ రోజు బతుకమ్మ సంబరాలు మహబూబ్ నగర్ నగరంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల మైదానంలో మహబూబ్‌నగర్ నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జరిగాయి. బతుకమ్మ వేడుకలకు మహబూబ్ నగర్ ఎంపి డికె అరుణ, జిల్లా కలెక్టర్ విజయేందిర బోయితో కలిసి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉత్సాహంగా మహిళలు, యువతులు తీరొక్క పూలను పేర్చి బతుకమ్మ లను తయ్యారు చేసి ఈ వేదిక దగ్గకు తీసుకుని వచ్చి అందరూ కలిసి మెలిసి బతుకమ్మ వేడుకలు ఘనంగా జరుపుకోవడం సంతోషగా ఉందన్నారు. ఎంపి మాట్లాడుతూ మహిళలందరికీ బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. కలిసిమెలిసి ఘనంగా బతుకమ్మ పండుగ జరుపుకోవాలని ఆమెఅన్నారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, సీనియర్ నాయకులు వినోద్ కుమార్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ,, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అవేజ్, పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్య నిర్వాహక అధ్యక్షులు అజ్మత్, హన్వాడ మండల కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు నవనీత, కాంగ్రెస్ పార్టీ నాయకులు సతీష్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు ప్రశాంత్ , ఖాజా పాషా, రాషెద్ ఖాన్, చిన్న, మునీర్, జాజి మొగ్గ నర్సింహులు, నాయకులు అక్బర్, మోయాజ్, పీర్ మహ్మద్ సాదిక్ మున్సిపల్ కార్పోరేషన్ కమిషనర్ ప్రవీణ్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ పూలే స్ఫూర్తి యాత్ర కోసం ముంబాయి బయలుదేరిన గద్వాల్ జిల్లా వాసులు



**ఐజ మేజర్‌న్యూస్:** మాధనమ్మ కాల నిర్మూలన సంఘం ఫౌండర్ బైరి నరేష్, జాతీయ సమన్వయకర్త గాండ్ల సుజాత టీచర్ ల పిలుపుమేరకు అంబేద్కర్ రాజగృహ, చైత్యభూమి, రమాబాయి సమాధి, పూలే ఇల్లు, పాఠశాలలను సందర్శించి వారి స్ఫూర్తి నింపుకోవడం కోసం ముంబాయి, పూణేలను సందర్శించడం కోసం గద్వాల జిల్లా సమన్వయకర్త అంజి ఆధ్వర్యంలో గద్వాల జిల్లా నుండి రైలు ప్రయాణం ద్వారా రాయచూర్ నుండి ముంబాయి బయలుదేరివెళ్ళడం జరిగిందిఅనిటీచర్లు తెలిపారు. బయలుదేరిన వారిలో కరుణాకర్ టీచర్, వేమన్న లెక్చరర్, ఆనంద్, ప్రశాంత్ టీచర్, శరణప్ప టీచర్, సుజాత, బుజ్జి, సుదర్శన్, దాసు, మార్కండేయ తదితరులు ఉన్నారు.

# ఎల్ఐసి ఏజెంట్ కుటుంబానికి లియాఫీ ఆర్థిక సహాయం



**నాగర్ కర్నూల్,మేజర్ న్యూస్:** ఎల్ఐసి ఏజెంట్ల సమస్యలు పరిష్కరించడం కోసమే ఏజెంట్ల యూనియన్ లియాఫీ ఉందని నాగర్ కర్నూల్ ప్రెసిడెంట్ కుకుడాల వెంకటస్వామి అన్నారు గురువారం మండల పరిధిలోనితూడుకుర్తి గ్రామంలో మరణించిన సి. వెంకట రాజు ఏజెంటు నివాసం దగ్గరికి వెళ్లి ఏజెంట్ కుటుంబాన్ని పరామర్శించి హైదరాబాద్ డివిజన్ పెద్దలు మంజూరు చేసిన 25 వేల రూపాయల ఆర్థిక సహాయము అందించినారు. అదేవిధంగా ఏజెన్సీ యాక్టివ్ లో ఉన్న ప్రతి ఏజెంట్ మిత్రులు తప్పకుండా 500 రూపాయలు చెల్లించి ప్రతి ఏజెంట్ మిత్రుడు లియాఫీ సభ్యత్వము తీసుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఎల్ఐసి ఏజెంట్ జెమినీ సురేష్,సెక్రెటరీ ఎం,స్వామి, కోశాధికారి డి,జంగి రెడ్డి, డివిజన్ సభ్యుడు బాదం శ్రీనివాసులు, సలహాదారులు జి. సుధాకర్ రావు, కె, హనుమంత్ రెడ్డి,కె,సురేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# దేవరకద్రలో మూడు షాప్‌లో చోరీ,కేసు నమోదు



**దేవరకద్ర మేజర్‌న్యూస్:** మూడు కిరాణా షాపుల్లో తాళాలు పగల గొట్టి చోరీ చేసిన సంఘటన దేవరకద్ర మున్సిపాలిటి కేంద్రంలో గురువారం చోటుచేసుకుంది. దేవరకద్ర ఎస్సై నాగన్న తెలిపిన వివరాల ప్రకారందేవరకద్ర మున్సిపాలిటీ కేంద్రంలోని స్థానిక వీరప్పయ్య స్వామి షాపింగ్ కాంప్లెక్స్‌లో గల మైలపురం రమేష్, గూర కొండశీను, కొకుంట్ల నాగయ్యకు చెందిన మూడు కిరాణా షాప్ లలో 84 వేల విలువగల సిగరెట్స్ కొంత నగదును దోచుకెళ్ళారు. అని బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు దేవరకద్ర ఎస్ఐ నాగన్న తెలిపారు.

# ఘనంగా పండిట్ దీన్ దయాళ్ జయంతి వేడుకలు



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి వేడుకలు గురువారం మండల కేంద్రం లోని బిజెపి కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూల మాలల సమర్పించి నివాళులర్పించారు. బిజెపి మండల అధ్యక్షులు లక్ష్మీనారాయణ, శ్రీనివాస్, గణేష్ చారి, వైభవ్ రఘు, విట్టలయ్య పాల్గొన్నారు.

# అజ్జకొల్లు ముదిరాజ్ సంఘానికి కమ్యూనిటీ హాల్ మంజూరు చేసిన ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి



**మదనాపురం మేజర్ న్యూస్:** మదనపూర్ మండలం లోని అజ్జకొల్లు గ్రామానికి ముదిరాజు కమ్యూనిటీ హాల్ భవన నిర్మాణానికి ముదిరాజ్ సంఘం నాయకులు ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి ని అడిగిన వెంటనే, తన స్వంత నిధుల, నుండి 5 లక్షల రూపాయలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వాకిటి సత్యం, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు చింతకాయల శ్రీనివాసులు, ముదిరాజ్ సంఘం నాయకులు, నిమ్మకాయల కృష్ణయ్య, గుగ్గిళ్ల కృష్ణయ్య, వెంకటన్న, తిరుపతయ్య ,శ్రీనివాసులు ,రాజు, పరశురాములు, చంద్రన్న,బాల్ రామ్, మరియు ఇంకా చాలా మంది ముదిరాజ్ సోదరులు యువకులు పాల్గొన్నారు.

# చరిత్ర విధ్వంసాన్ని తిప్పికొట్టాలి

## - విజ్ఞాన దర్శనీ వ్యవస్థాపకులు టీ రమేష్

పాలమూరు మేజర్‌న్యూస్: నిజాంపాలనలో వెట్టి చాకిరి, హింసకు వ్యతిరేకంగా జరిగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్రను వక్రీకరిస్తూ విద్వాంసానికి పాల్పడుతున్న విధానాలను కవులు రచయితలు తిప్పి కొట్టాలని విజ్ఞాన దర్శిని, తెలంగాణ ప్రజా సంస్కృతిక కేంద్రం వ్యవస్థాపకులు టి రమేష్ పిలుపునిచ్చారు. తెలంగాణ సాహితీ, తెలంగాణ ప్రజా సాంస్కృతికకేంద్రం ఆధ్వర్యంలో జలజం జూనియర్ కళాశాలలో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంపై గురువారం ఏర్పాటుచేసిన సదస్సులో ఆయన ప్రధాన వక్తగా పాల్గొని ప్రసంగించారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్రలో వెయ్ రా దెబ్బకు దెబ్బ వెయ్ వెయ్, బండెనుక బండి కట్టి 16 బండ్లు కట్టి సుద్దాల హనుమంతు, యాదగిరి ఆర్టికల్స్ లో స్వయానా పాల్గొని రచనలు చేశారని గుర్తు చేశారు. పాలకులను తుపాకీ భయపెట్టలేదని, కలాన్ని ఫిరంగిలా మార్చే శక్తి అక్షరానికి ఉంటుందని, వాస్తవ చరిత్ర పట్ల యువత, ప్రజల మెదడులను చైతన్యం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఎస్‌డబ్ల్యూఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వీరాంజనేయులు మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్రలో వక్రీకరించే విధానాలను తిప్పి కొట్టాలని, కార్మికులు ప్రజల పక్షాన పనిచేసే ఉద్యమాలను బలపరిచేలా రచయితలు, కళాకారులు, మేధావులు తమ గళం విప్పాలని కోరారు.టిపిఎస్సె జిల్లా కన్వీనర్ వీ కురుమూర్తి మాట్లాడుతూ దేశ చరిత్రలో నిజాం నవాబు, రజాకార్ల దుషచర్య కు వ్యతిరేకంగా కుల మత ప్రాంత విభేదాలకు అతీతంగా ప్రజలంతా పోరాడిన మహత్తర పోరాటం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం అన్నారు. భూమి, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం జరిగిన పోరాటాన్ని విస్మరించేలా తప్పుడు ప్రచారం చేస్తున్న బిజెపి , ఆర్ ఎస్ ఎస్ విధానాలను కవులు కళాకారులు ముక్త ఖండించాలని, తెలంగాణ సాయుధ పోరాట చరిత్రను ప్రజలకు వివరించేలా రచనలు చేయాలని కోరారు. తెలంగాణ సాహితి అధ్యక్షులు ఎం. డీ.ఖాజా మైనుద్దీన్ అధ్యక్షతన జరిగిన సదస్సులో తెలంగాణ సాహితీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొప్పోలు యాదయ్య, జలజ జూనియర్ కళాశాల కరస్పాండెంట్ రమేష్ గౌడ్,తెలంగాణ సాహితి నాయకులు ప్రమోద్ కుమార్, కవులు, కళాకారులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు రెండు మొక్కలు నాటి కాలుష్యాన్ని కాపాడండి



**పెబ్బేరు మేజర్ న్యూస్ :** భారతీయ జనతా పార్టీ పెబ్బేరు పట్టణ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ రెండు వరకు జరుగు సేవా పక్షంలో భాగంగా మహనీయుడు భారతీయ జన సంఘం 10వ అధ్యక్షుడు పండిత్ దీన్‌దయాల్ ఉపాధ్యాయజయంతి ఉత్సవంలో భాగంగా మహనీయునికి నివాళిగా ప్రతి వార్డు వార్డు లో తిరిగి రెండు మొక్కలు నాటుతూ నివాళులు అర్పిస్తూ. భారతీయ జన సంఘ్ నుంచి ఏర్పడిన భారతీయ జనతా పార్టీ ప్రజల కోసం ప్రజా సంక్షేమం ప్రజల కోసం చేస్తున్న పథకాలను ప్రజలకు వివరించారు. ఇట్టి కార్యక్రమంలో భాగంలో ఐదు ఆరు ఏడు వార్డులలో జిల్లా మాజీ జెడ్పీ చైర్మన్ రాకాసి లోక్నాథ్‌రెడ్డి పల్లె నిద్ర కార్యక్రమాన్ని వార్డుల్లో నిర్వహించారు. ఉదయం నుంచి రైతులతో మహిళలతో వ్యాపారస్తులతో మాటా మంతి కార్యక్రమం నిర్వహిస్తూ బీజేపీ పార్టీ ప్రజాసేవకు చేస్తున్న సేవలను వివరిస్తూ కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గౌని హేమారెడ్డి పట్టణ అధ్యక్షులు కావలి క్రాంతి కుమార్. మాజీ అధ్యక్షులు కంచ ఆంజనేయులు. సెక్రెటరీ ప్రధాన కార్యదర్శులు సర్వేశ్వర్ గౌడ్ మోతె రాఘవేంద్ర .సీనియర్ నాయకులు కార్తీక్ చారి బూత్ అధ్యక్షులు బలరాం .భరత్ చంద్ర హరి తదితరులు పాల్గొన్నారు.

# వానకాలం పంట నమోదు కై రైతులు క్షేత్రస్థాయిలో సహకరించాలి - ఏఈఓ లోకరాజు



**ఐజ మేజర్ న్యూస్ :** ఉత్తనూరు శివారు లోని రైతు సోదరులు వానకాలానికి -2025 సంబంధించినటువంటి పంటల వివరాలు డిజిటల్ క్రాఫ్ సర్వే ద్వారా నమోదు చేస్తున్న అధికారులు మీ పొలాల దగ్గర వచ్చి సర్వే చేయడం జరుగుతుంది, కాబట్టి పంట నమోదు తప్పకుండా చేయించుకోవాలి అని ఎఈఓ లోకరాజు తెలపడం జరిగింది. పంట నమోదు చేయించకపోతే భవిష్యత్తులో దాన్యం కొనుగోలు విషయంలో ఇబ్బందులు తలెత్తుతాయని అలాంటి పరిస్థితి రాకుండా ఉండాలి అంటే రైతులు ఇప్పుడు క్షేత్రస్థాయిలో వ్యవసాయ విస్తరణ అధికారి కి మీ పంటల వివరాలు తెలపాలి అని అన్నారు.

# నేడు అడ్డాకుల జూనియర్ కాలేజీలో పేరెంట్స్ మీటింగ్

**అడ్డాకుల, మేజర్ న్యూస్:** ఇంటర్మీడియట్ బోర్డు కమిషనర్ ఆదేశానుసారం శుక్రవారం అడ్డాకులజూనియర్ కళాశాలలో తల్లిదండ్రుల మీటింగ్ నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ శివరామకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. పిల్లల చదువు, హాజరు, ప్రవర్తనపై చర్చించి పేరెంట్స్ సూచనలు స్వీకరిస్తామని అదేవిధంగా నాణ్యమైన విద్య డ్రాప్ హౌస్ తగ్గించేందుకు ప్రతినెలాపేరెంట్స్‌మీటింగ్ నిర్వహించనున్నట్లు ప్రకటనలో తెలిపారు.

# ఇండోర్ స్టేడియాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్



**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్:** జిల్లా కేంద్రంలో ఇండోర్ స్టేడియం ను గురువారం జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి సందర్శించారు. మల్టీ పర్పస్ ఇండోర్ స్టేడియం,వాలీ బాల్ అకాడమీ,స్విమ్మింగ్ పూల్ ను జిల్లా కలెక్టర్ పరిశీలించి స్టేడియం లో నిర్వహించే క్రీడంశాలను గురించి తెలుసు కొన్నారు.స్విమ్మింగ్ పూల్ చుట్టూ పరిశుభ్రం గా ఉంచాలని సూచించారు. వాలీ బాల్ అకాడమీ విద్యార్థులతో మాట్లాడి భోజనం, వసతి సౌకర్యాలు గురించి తెలుసుకున్నారు. జిల్లా కలెక్టర్ తో పాటు జిల్లా యువజన క్రీడల అధికారి శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

# గ్రామాలకు నూతన జిపిఓ లను నియామకం : తహసిల్దార్ కే ఎల్లన్న

**చిన్నచింతకుంట మేజర్‌న్యూస్** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా నియమించిన జిపిఓలకు చిన్నచింతకుంట మండలంలో ఆయా గ్రామాలను కేటాయించినట్లు తహసిల్దార్ కే ఎల్లన్న గురువారం ఒక ప్రకటనలో తెలిపారు మండలంలోని అల్లిపూర్ మద్దూర్ రాములు అమ్మాపూర్ కురుమూర్తి దేశన్న చిన్న చింతకుంట ఏదులాపూర్ వనిత ఉంద్యాల లక్ష్మీదేవిపూర్ బాలయ్య బందారుపల్లి చెన్నయ్య పర్దిపూర్ సాయినందు లాల్ కోట ప్రశాంత్ వడ్డేమాన్ దమగ్నాపూర్ నర్సదా నెల్లికొండి సీతారాంపేట్ కృష్ణ కుమార్ గూడూర్ సునీత ను గ్రామాలకు జిపిఓలను నియమించినట్లు తహసిల్దార్ తెలిపారు.

## ఉప్పల ట్రస్ట్ ద్వారా ఆర్థిక సాయం అందజేత



**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** మండలపరిధిలోని తర్నికల్ గ్రామానికి చెందిన కొప్పుసాయిలు అనారోగ్యంతో మృతిచెందారు. ఈ విషయాన్ని తర్నికల్ గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకుల ద్వారా తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ మృతుడి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ తక్షణసాయంగా 3వేల రూపాయల నగదును అందజేశారు. నియోజవర్గంలోని పేద ప్రజలకు ఏ ఆపద వచ్చిన తన వంతుగా ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా సహాయ సహకారాలు చేస్తున్నారని ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు తెలిపారు. మండల మాజీ కో ఆప్షన్ సభ్యులు రుక్మొద్దీన్, బిఆర్ఎస్వి అధ్యక్షుడు దారమోని గణేష్, సీనియర్ పార్టీ నాయకులు తాళ్ల సురేష్ గౌడ్, దేవయ్య, కృష్ణ, కుమారా, రత్నం వెంకటయ్య, సాయిలు తదితరులు ఉన్నారు.

## జూనియర్ కళాశాలలో వ్యాసరచన పోటీలు



**వంగూరు మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ తరఫున విద్యార్థులతో వ్యాసరచన పోటీలను నిర్వహించారు. సమాజసేవలో రెడ్ క్రాస్ సొసైటీ పాత్ర అనే అంశంపై వ్యాసరచన నిర్వహించి మొదటి బహుమతి పొందిన సి, వసంత రెండవ బహుమతి పొందిన కె. దిలీప్ కుమార్ మూడవ బహుమతి పొందిన వి. ప్రవీణకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ శాశ్వత సభ్యుడు గౌతమ్ ప్రిన్సిపల్ బి. శేఖర్ వైస్ ప్రిన్సిపల్ రాములు అధ్యాపకులు వీరయ్య సునీత వెంకటయ్య నాగరాజు పాల్గొన్నారు.

# డిజిటల్ గ్రంథాలయాలు యువతకు వరం

**- పోటీ పరీక్షలకు డిజిటల్ గ్రంథాలయం కీలకం**
**- ఎంపీ మల్లు రవి**
**- పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ**



**లింగాల, మేజర్ న్యూస్:** పోటీ పరీక్షలకు సన్నద్ధం అవుతున్న విద్యార్థులు, నిరుద్యోగ యువత కోసం ఇంటర్నెట్ సేవలతో కూడిన డిజిటల్ లైబ్రరీ ఒక వరం వంటిదని నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి అన్నారు. దేశభవిష్యత్ తరగతి గదిలోనే రూపుదిద్దుకుంటుందన్న మాటలను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం ఆచరణలో చూపుతోందని, నాణ్యమైన విద్యా బోధనకు అవసరమైన అన్ని చర్యలను తీసుకుంటోందని ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. గురువారం మండల పరిధి లోని సురాపూర్ సమీపంలో 3 కోట్ల వ్యయంతో కోట్ల వ్యయంతో గిరిజన సంక్షేమశాఖ బాలికల ఆశ్రమ పాఠశాల భవనం,అదేవిధంగా అంబటి పల్లి గ్రామంలో 26 లక్షల వ్యయంతో నిర్మించనున్న డిజిటల్ లైబ్రరీ భవన నిర్మాణాల పనులను ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ తో కలిసి ఎంపీ డాక్టర్ మల్లు రవి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ మల్లు రవి మాట్లాడుతూ విజ్ఞాన భండాగారాలైన గ్రంథాలయాలను ఆధునికరించి విద్యార్థులకు నిరుద్యోగ యువత, సామాన్యులకు డిజిటల్ లైబ్రరీ సేవలను అందుబాటులోకి తేవడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రణాళిక బద్ధంగా కృషి చేస్తున్నదని అన్నారు. పోటీ పరీక్షలకు డిజిటల్ గ్రంథాలయం కీలకమని అన్నారు. డిజిటల్ స్థాయిలో అత్యాధునిక వసతులతో కూడిన గ్రంథాలయ భవనాల నిర్మాణానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. పుస్తక పఠనం ద్వారా జ్ఞాన సంపదతో పాటు మానసికాభివృద్ధికి దోహదపడుతుందని అన్నారు. నిరుద్యోగులకు ఉపయుక్తంగా డిజిటల్ లైబ్రరీలు పనిచేస్తాయని అన్నారు.పోటీ పరీక్షలు, వివిధ ఉద్యోగ నియామకాలకు సంబంధించిన పరీక్షల మెటీరియల్ ను ఆన్లైన్ ద్వారా సేకరించుకునేందుకు డిజిటల్ లైబ్రరీ ద్వారా వీలు కలిగిందన్నారు. ఈ డిజిటల్ లైబ్రరీ సమాచార సాంకేతికతలో ముందంజ వేయడానికి, గ్రామీణ,పట్టణ విద్యార్థులందరికీ సమాన అవక శాలు కల్పించడంలో ఒక కీలకమైన ముందడుగుని ఆకాంక్షించారు. ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యారంగాన్ని సమున్నత స్థాయిలో నిలిపేందుకు విద్యాశాఖకు అధిక ప్రాధాన్యతిస్తూ బడ్జెట్లో పెద్దపేట వేస్తున్నదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం డీఎస్సీ చేపట్టి ఉపాధ్యాయుల నియామకాలనుపూర్తి చేసిందన్నారు. ప్రతి పాఠశాలలో తగినంత మంది ఉపాధ్యాయులు ఉండడంతో తెలంగాణ వ్యాప్తంగా ఇప్పుడు ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యా బోధన సాగుతోందని అన్నారు. పాఠశాల విద్యను గత ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేశాయని, పర్యవేక్షణ కొరవడడంతో పాఠశాల విద్యా రంగం దెబ్బతిన్నదని విమర్శించారు. సామాజికంగా,ఆర్థికంగా వెనుకబడిన వర్గాల పిల్లలకు అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇంటిగ్రేటెడ్రె సిడెన్షియల్స్ స్కూల్స్కు శ్రీకారం చుట్టారన్నారు. పాఠశాలలు వసతి గృహాలు ఆశ్రమ పాఠశాలలో మౌలిక వసతులను కల్పించి తెలంగాణ బిడ్డల భవిష్యత్కు బంగారు బాటలు వేస్తున్నట్టు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో మాధవి లత,మాజీ సింగిల్విండో అధ్యక్షులు శ్రీనివాసరావు, జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాజేందర్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు నాగేశ్వరరావు, కాంగ్రెస్ నాయకులు,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పీఎం అవాజ్ యోజన సర్వే చేయడంలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు : కలెక్టర్ ఆదర్శ్ సురభి



**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్:** ప్రధాన మంత్రి ఆవాస్ యోజన సర్వే చేయడంలో నిరక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి హెచ్చరించారు. గురువారం పానగల్ మండల కేంద్రం, మండల పరిధిలోని బూసిరెడ్డి పల్లి గ్రామాల్లో కలెక్టర్ ఆకస్మికంగా పర్యటించి పంచాయతీ కార్యదర్శులు ప్రధాన మంత్రి ఆవాస్ యోజన సర్వే చేస్తున్న తీరు ను పరిశీలించారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రధాన మంత్రి ఆవాస్ యోజన సర్వే చేయడంలో నిరక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇందిరమ్మ ఇళ్ల కొరకు ప్రజాపాలన కార్యక్రమం సందర్భంగా దరఖాస్తు చేసుకున్న కుటుంబాల నుండి ఎల్ (1) కేటగిరిలో ఉన్న వారి వివరాలు ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద ఆన్లైన్ లో డాటా పూర్తి చేయాలన్నారు. పంచాయతీ సెక్రెటరీలు క్షేత్ర స్థాయిలో ఇంటింటికి తిరిగి ఇందిరమ్మ ఇంటి కొరకు దరఖాస్తు చేసుకున్న కుటుంబాల వివరాలు సేకరించి ఆన్లైన్ చేయాలన్నారు. ఈ సర్వే లో పానగల్ మండలం చాలా వెనకబడి ఉందని, వేగవంతం చేయాలని ఆదేశించారు. పానగల్ మండల కేంద్రంలో, బూసిరెడ్డి పల్లి గ్రామాల్లో పంచాయతి కార్యదర్శులు ఆన్లైన్ సర్వే చేయడాన్ని కలెక్టర్ పరిశీలించారు. బూసిరెడ్డి పల్లి పంచాయతి కార్యదర్శి కి సర్వే చేయడంపై సరైన అవగాహన లేకపోవడం పై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అంతేకాకుండా, సర్వే చేయడంలో అలసత్వం ప్రదర్శించిన కారణంతో ఆయనకు షోకాస్ నోటీసు జారీ చేయాలని కలెక్టర్ ఎంపిడీవోను ఆదేశించారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన సర్వే పూర్తి చేసి జియో ట్యాగింగ్ చేయడానికి సెప్టెంబర్ 30 చివరి తేదీగా ప్రకటించడం జరిగిందని, ఆ లోపు పూర్తి చేయాలన్నారు. నిర్లక్ష్యం చేసే వాళ్ళ పై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ప్రతి పంచాయతి కార్యదర్శి రోజుకు 30 ఇళ్లను సర్వే చేసి, జియో ట్యాగింగ్ చేయాలన్నారు. కావాలంటే జీ పీ ఓ లను అదనంగా కేటాయించి సర్వే ప్రక్రియ వేగవంతం చేయాలన్నారు. అదేవిధంగా, పానగల్ మండల కేంద్రంలో అలివేలమ్మ అనే ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారు ఇంటి నిర్మాణం పనులను కలెక్టర్ పరిశీలించారు. ఇంటి నిర్మాణం కోసం ఇసుకకు అదనంగా డబ్బులు తీసుకుంటున్నారని లబ్ధిదారులు చెప్పగా, తహసీల్దార్ పై కలెక్టర్ సీరియస్ అయ్యారు. ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులకు ఇసుక విషయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. వారి నుంచి అదనంగా డబ్బులు వసూలు చేస్తే చర్యలు తప్పవన్నారు. హౌసింగ్ డి ఈ విటోభా, తహసీల్దార్ సత్యనారాయణ రెడ్డి, ఎంపీ డి వో గోవింద రావు, తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

## గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి పై చర్యలు తీసుకోవాలి

**- ఎస్పీకి పిర్యాదు చేసిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు డా. కురువ విజయ్ కుమార్**



**గద్వాల మేజర్ న్యూస్:** గురువారం జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయంలో బి. ఆర్. ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు డా. కురువ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో జిల్లా ఎస్పీ శ్రీనివాస్ రావుని కలసి ఎమ్మెల్యే కృషమోహన్ రెడ్డిపై పిర్యాదు చేశారు. పార్టీ ఫిరాయించి పోలీసులకు తప్పుడు పిర్యాదు చేసి, కోర్టులను, తెలంగాణ అసెంబ్లీ స్పీకర్‌ను, ఓట్లు వేసిన గద్వాల నియోజకవర్గ ప్రజలను ఉద్దేశపూర్వకంగా, కుట్రతో మరియు నేరపూరితంగా మోసం చేసిన గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి గారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


**SRI VASAVI RAJA PRATHAP COLLEGE OF EDUCATION (B.Ed)**
DODDALONIPALLY, PILALLAMARRI ROAD, MAHABUBNAGAR-Dist.

**B.Ed-SPOT ADMISSION NOTIFICATION-2025-2026**

The following candidates allotted by convener T S Ed CET -2025. Has not reported to the college till date. He/ She has to report the college on or before **29-09-2025 at 4.00 pm** otherwise his/ her Admission will be treated as cancelled and vacancy will be filled with eligible candidates in Spot Admission on **30-09-2025 at 10.00 am - 4.00 pm** in the college premises..

| SL.NO | RANK | HT NO | NAME | Gender | CATEGORY | DETAILS OF ALLOTMENT | METHDOLOGY |
|---|---|---|---|---|---|---|---|
| 1 | 2032 | 2514401052 | J RAJASREE | F | SC | REG-SC-OU | BIO-SCI |
| 2 | 14085 | 2524309564 | J ANITHA | F | BCB | REG-BCB-OU | BIO-SCI |
| 3 | 14442 | 2525102020 | P SHIREESHA | F | BCD | REG-BCD-OU | BIO-SCI |
| 4 | 16673 | 2514112778 | P ASHWINI | F | ST | REG-ST-OU | BIO-SCI |
| 5 | 4838 | 2514201019 | T SHRAVANI | F | BCD | REG-BCD-OU | MATHE |
| 6 | 7303 | 2524113144 | M PRAVEEN KUMAR | M | SC | REG-SC-OU | MATHE |
| 7 | 17422 | 2514204132 | G SATHAIAH | M | SC | REG-SC-OU | MATHE |
| 8 | 18034 | 2524309260 | K NAVANITHA | F | BCB | REG-BCB-OU | MATHE |
| 9 | 27009 | 2515503023 | T SRAVANTHI | F | BCB | REG-BCB-OU | MATHE |
| 10 | 20385 | 2524108199 | J JAYASRI | F | BCD | REG-BCD-UNR | TELUGU |
| 11 | 10157 | 2524204200 | B BHARGAVI | F | BCD | REG-BCD-OU | PHYSICS |
| 12 | 15198 | 2514404071 | P DEEPIKA | F | BCD | REG-BCD-OU | PHYSICS |
| 13 | 16276 | 2514309150 | PRAMEELA | F | BCB | REG-BCB-OU | PHYSICS |
| 14 | 9189 | 2525102003 | G KRISHNA | M | SC | REG-SC-OU | SOCIAL |
| 15 | 12309 | 2514306095 | S SANGEETHA | F | BCD | REG-BCD-OU | SOCIAL |
| 16 | 20892 | 2515102154 | G RENUKA | F | BCD | REG-BCD-OU | SOCIAL |
| 17 | 20977 | 2515102036 | K VENKATESH | M | BCD | REG-BCD-OU | SOCIAL |
| 18 | 27982 | 2514101108 | K MAHALAXMI | F | BCB | REG-BCB-OU | SOCIAL |
| 19 | 28773 | 2524201139 | KURVA RADHKA | F | BCB | REG-BCB-OU | SOCIAL |

**Left over/ dropout/vacancy = 10, For further details you may Contact No: 9959235828/9398584147**

**PRINCIPAL** **Sd/- SECRETARY RAJA PRATHAP**



**AL-MADINA COLLEGE OF EDUCATION**
Salemnagar :Mahboobnagar
(Recognized by the NCTE, Affiliated to Palamuru University)
**Cont: 9440296963, 9440415676,**
***B.Ed (2025-27) Spot Admission Notification***

The Ed-CET 2025, qualified Candidates are informed to attend the Spot Admission counseling with Original Certificates and fee at 11 A.M. on 29-09-2025 at this college. The following vacant seats are available in B.Ed course. The allotted candidates (by the Ed-CET Convener) who have not reported so far, are advised to report the college immediately if they are interested in B.Ed course on or before 29-09-2025 failing which, they can't claim for the admission. The said seats will be filled up by institution by spot admissions.

*Note: The candidates admitted under spot admission will not be eligible for Fee Reimbursement TSMFC.*

NOT REPORTED CANDIDATES

| S.No. | Rank | HT No. | Name | Methodology | Category | # Details of Allotment |
|---|---|---|---|---|---|---|
| 1 | 10478 | 2514203250 | HAFEZA MUSKAAN | BIO SCIENCE | BC-E | REG_OPEN_OU_GEN |
| 2 | 15248 | 2515101066 | SUMAIYA MAHMOOD | BIO SCIENCE | BC-E | REG_OPEN_OU_GEN |
| 3 | 9337 | 2524313201 | ANUPA SUJATHA | MATHS | BC-D | REG_OPEN_OU_GEN |
| 4 | 13159 | 2524102136 | T. VENKATESH | MATHS | BC-D | REG_OPEN_OU_GEN |
| 5 | 14416 | 2524204128 | P.NANDINI | MATHS | BC-D | REG_OPEN_OU_GEN |
| 6 | 17370 | 2515402049 | AARLA MEENA | MATHS | BC-D | REG_OPEN_OU_GEN |
| 7 | 17895 | 2524201195 | G. SAWATHI | MATHS | BC-D | REG_OPEN_OU_GEN |
| 8 | 18272 | 2514113247 | SRISAILAM | MATHS | SC | REG_OPEN_OU_GEN |
| 9 | 21952 | 2514404138 | SUMAIAH | MATHS | BC-E | REG_OPEN_OU_GEN |
| 10 | 29483 | 2514406117 | SHAINAZ | PHYSICAL SCIENCE | BC-E | REG_OPEN_OU_GEN |
| 11 | 11978 | 2514308289 | RAFIA SULTANA | SOCIAL | BC-E | REG_OPEN_OU_GEN |
| 12 | 13570 | 2514203208 | MUSKAN BEGUM | SOCIAL | BC-E | REG_OPEN_OU_GEN |
| 13 | 21708 | 2524111353 | NIKKHATTH FATIMA | SOCIAL | OC | REG_OPEN_OU_GEN |

**Not Reported = 13 + left over Seats =16 Total Vacancies = 29**

**Secretary & Correspondent**

## కాత్యాయిని దేవి అవతారంలో వాసవి మాత




**పెబ్బేరు మేజర్‌న్యూస్:** పెబ్బేరు మున్సిపల్ కేంద్రంలో దేవి శరన్న వరాత్రి ఉత్సవాలలో భాగంగా నాలుగో రోజైన గురువారం శ్రీశ్రీశ్రీవాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారు కాత్యాయనీదేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ అర్చకులు తెల్లవారుజామున నుంచి మూల విరాట్‌తో పాటు ఉత్సవ విగ్రహానికి పంచామృతాభిషేకాలు నిర్వహించారు. పట్టణంలోని ఆర్యవైశ్య మహిళలు పురుషులు యువకులు చిన్నారులు ఉత్సవమూర్తి వద్ద కుంకుమార్చన తదితర ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఏడుగురు దంపతులు పూజలో కూర్చొని అమ్మవారి కృపకు పాత్రులు అయ్యారు. అనంతరం మహా మంగళహారతి నీరాజనంతో ఆలయ అర్చకులు అమ్మవారిని భక్తి ప్రపత్తులతో కొలిచారు. తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం పట్టణ ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో దాతల సహకారంతో దాదాపు 700 మందికీ పైగా అన్న ప్రసాద వితరణ చేశారని ఆలయ కమిటీ తెలిపారు.

## రాఘవేంద్ర కాలనీలలో దుర్గామాతకు ప్రత్యేక పూజలు



**నాగర్‌కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని రాంనగర్ కాలనీలోని శ్రీ సీతారామచంద్ర దేవాలయం లో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు తొమ్మిది రోజులపాటు అత్యంత వైభవంగా శాస్త్రోక్తంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ ప్రధాన అర్చకులు వరదరాజన్ అయ్యంగార్ తెలిపారు. కాలనీకి చెందిన సుధాకర్ రమాదేవి దంపతులు ప్రత్యేక పూజలు పాల్గొని అమ్మవారి పూజలు చేశారని అన్నారు. టెలిఫోన్ ఎక్స్ఛేంజ్ పక్కనగల రాఘవేంద్ర కాలనీ రోడ్ నెంబర్ 1,2 లలో దేవి శరన్నవరాత్రుల ఉత్సవాల భాగంగా 4రోజు అమ్మ వారి ప్రత్యేక అలంకరణ తో పూజలు వేదమూర్తులైన బ్రాహ్మణులచే శాస్త్రోక్తంగా వేదమంత్రో చరణాల మధ్య వైభవంగా బుధవారం నాడు నిర్వహించారు. శ్రీ కాత్యాయని దేవిగా కాలనీ మహిళలు ప్రత్యేకంగా అమ్మవారిని అలంకరించారు. పూజారి జి.శ్రీనివాస్ శర్మ శాస్త్రోక్తంగా వేదమంత్రాల మధ్య మహిళ రాఘవేంద్ర కాలనీ రోడ్ నెంబర్ 1లో శివశక్తి యువత ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు జరిగియాయి. ఈ కార్యక్రమంలో శ్రీరామ యూత్ సభ్యులు శివ, మల్లేష్, రాజు, రాకేష్ ప్రవీణ్, రామాలయ భక్తులు గొల్ల రాములు, మన్నెపు రెడ్డి, శారద నిర్మలమ్మ, రవీందర్, కిషోర్, రెడ్డి, కాలనీవాసులు, మహిళలు చిన్నారులు భక్తులు తదితరులు అధిక సంఖ్యలో భక్తి శ్రద్ధలతో పాల్గొన్నారు.

## పేట శక్తి పీఠంలో కాత్యాయినిగా అమ్మవారి దర్శనం



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** జిల్లా కేంద్రంలోని శ్రీ సంత్ మఠ మూల మహా సంస్థానం , శక్తిపీఠం ఆధ్వర్యంలో శ్రీదేవి శరన్నవరాత్రి బ్రహ్మోత్స వాలలో నాలుగవ రోజు శక్తి పీఠం అమ్మవారు శ్రీ కాత్యాయని దేవిగా భక్తులకు దర్శన మిచ్చారు.ప్రముఖ తెలుగు సీరియల్ ,సినీ నటీ కుమారి దుర్గ పేట శక్తి పీఠంను దర్శిం చుకుని బ్రహ్మోత్స వాలలో ప్రత్యేక పూజలు నిర్వహించి , హోమములో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నటి కుమారి దుర్గ మాట్లాడుతూ పేట శక్తి పీఠంను దర్శించుకోవడం ఎంతో అదృష్టంగా భావిస్తు న్నాను అని అన్నారు. సాయంత్రం జ్ఞాన యజ్ఞంలో భాగంగా జరిగిన ఆధ్యాత్మిక ప్రవచన కార్యక్రమంలో పూజ్యశ్రీ డా.స్వామి శాంతా నంద పురోహిత్ భక్తులను ద్దేశించి ప్రవచనం చేశారు. మధ్యాహ్నం, రాత్రి రెండు పూటలా వందలాది మంది భక్తులకు అన్నదానం చేపట్టా రు.ఇట్టి కార్యక్రమా లలో శక్తి పీఠం ట్రస్ట్ సభ్యులు ఉట్కూర్ విభావసు పురోహిత్ , దోమ సుధాకర్ , నంది రాజశేఖర్, కర్నె గంగాధర్ రెడ్డి తదితర భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఛలో అచ్చంపేట జన గర్జన వాల్ పోస్టర్ విడుదల చేసిన మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** ఈ నెల 28న అచ్చంపేట పట్టణంలో నేషనల్ హోటల్ పక్కన అన్న మైదానం లో మధ్యాహ్నం 12-00 గంటలకు బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించే బహిరంగ సభకు బి ఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ రానున్న సందర్భంగా గురువారం వి ఆర్ ఎస్ వి కావేటి గోపి రూపొందించిన ఛలో అచ్చంపేట జన గర్జన వాల్ పోస్టర్ ను బి ఆర్ ఎస్ పార్టీ నాగర్ కర్నూల్ మాజీ ఎమ్మెల్యే అచ్చంపేట నియోజకవర్గ సమన్వయకర్త మర్రి జనార్దన్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు,బీఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు,అభిమానులు అందరూ పెద్దఎత్తున పాల్గొని కేటిఆర్ బహిరంగ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# దీన దయాళ్ జీవితం అందరికీ ఆదర్శం : ఎంపి.డికె.అరుణ



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** బిజెపి వ్యవస్థాపకులు పండిట్ దీన దయాళ్ జీవితం అందరికీ ఆదర్శం అని ఆయన స్ఫూర్తితో ముందుకుసాగుదాం అని పాల మూరు ఎంపి డి కె అరుణ,బిజెపి రాష్ట్ర క్రమ శిక్షణ సంఘం సభ్యులు నాగురావు నామా జీ అన్నారు.గురువారం సేవా పక్షంలో భాగంగా దిన దయా ళ్ జయంతి నీ ఘనంగా నిర్వ హించారు.ఆయన చిత్రపటా నికి పూలమాల లు వేసి ఘనంగా నివాళులు అర్పిం చారు. ఈ సభలో వారు మాట్లాడుతు దిన దయాళ్ జీవితం ఆదర్శం అనిఆయన ప్రజల కోసం, దేశం కోసం ముఖ్యంగా అంత్యోదయ చిట్టచివరి పేద వ్యక్తికి సంక్షేమం అందాలని తాపత్రయ పడ్డారని గుర్తు చేశారు. ఆయన స్ఫూర్తితో నేడు దేశ ప్రధాని నరేంద్ర మోడీ పని చేస్తు పేద ప్రజల సంక్షేమం కోసం అట్టడుగు స్థాయి వరకు సంక్షేమ పథకా లను అమలు చేస్తున్నారని తెలిపారు.కరోనా సమయంలో భారతదేశం ఆగం అయిపోయిందని అందరూ ప్రధానంగా ప్రతి పక్షాలు బావించాయని వాటి భ్రమలను పటాపంచలు చేస్తూ ప్రధాని మోడీ స్వదేశీ అస్త్రంతో దేశ ఆర్థిక వ్యవస్థను ప్రపంచ దేశాల సరసన నిలబెట్టారనీ అన్నారు. సేవాపక్షంలో భాగంగా క్రీడా పోటీలు, మా కే నాం పేఎక్ పేడ్‌పేరుతో మొక్కల పెంపకం కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు. కాగా పార్టీలో ఎలాంటి గ్రూపులు లేవని అదంతా సోషల్ మీడియా కుట్ర అన్నారు.కొన్ని మీడియా సంస్థలు పని కట్టు కుని అపోహలు సృష్టిస్తున్నాయి వాటిని నమ్మవద్దని అన్నారు. చిన్న కార్యకర్త వచ్చిఅడిగినా పని చేసి పెడతామని అభివృద్ధి కోసం విపక్షాలకు సహకరిస్తామని తెలిపారు. **మొక్కలు నాటిన ఎంపిఅరుణ :** నారాయణ పేటలో సేవా పక్షంలో భాగంగా పట్టణంలోని సరస్వతి శిశు మందిరం పాఠశాల ఆవరణలో ఎంపి.డికె. అరుణ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ప్రకృతి సమతౌల్యం కోసం చెట్లు పెంచడం అవసరమని వాటి ప్రాధాన్యత ఎంతో ఉం దని అన్నారు.ప్రతి ఒక్కరూ తమ తల్లి పేరున ఒక మొక్క నాటి పరిరక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపిరాష్ట్ర నాయకులు కే. రతంగ్ పాండురెడ్డి, బి.కొండయ్య, జిల్లా బిజెపి మాజీ అధ్యక్షుడు పగుడాకుల శ్రీనివాసులు, జిల్లా బిజెపి అధ్యక్షుడు సత్య యాదవ్, ఉపాధ్యక్షుడు కే.శ్రీని వాసులు,ప్రధాన కార్యదర్శులు లక్ష్మి శ్యామ్ సుందర్ గౌడ్, తిరుపతి రెడ్డి,బలరాం రెడ్డి, కార్యదర్శులు, జిల్లా, మండల నాయకులు పాల్గొన్నారు.

# షూటింగ్ బాల్ విజేత గద్వాల టీమ్‌ను అభినందించిన ఎమ్మెల్యే



**గద్వాల మేజర్‌న్యూస్:** తెలంగాణ రాష్ట్రం లో నిర్వహించిన రాష్ట్రస్థాయి జూనియర్ షూటింగ్ బాల్ పోటీలలో జోగులాంబ గద్వాల జిల్లాకు చెందిన వివిధ ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని విద్యార్థులు ఈనెల 22వ తేదీ నుండి 24వ తేదీ వరకు మహబూబాబాద్ జిల్లాలో నెల్లికుదురులో జరిగిన రాష్ట్రస్థాయి జూనియర్ షూటింగ్ బాల్ పోటీలో జోగులాంబ గద్వాల జిల్లా చెందిన టీం విజేతగా గెలుపొందడం జరిగినది ఈ సందర్భంగా గురువారం గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నందు గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసారు. విజేతగా నిలిచినటువంటి గద్వాల టీంని ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలోని విద్యార్థులు చదువుతోపాటు క్రీడారంగంలో కూడా నైపుణ్యత పొంది ఉండాలి క్రీడల వల్ల మనకు ఎన్నో ఉపయోగాలు ఉన్నాయి శారీరకంగా మానసికంగా దృఢత్వాన్ని పెంచుతుంది. భవిష్యత్తులో అండర్ 19 జాతీయస్థాయి లో కూడా క్రీడలను ప్రదర్శించి గద్వాల కీర్తి ప్రతిష్టలను పెంచాలి అని పేర్కొన్నారు. అదేవిధంగా ప్రతిఒక్క విద్యార్థి చదువుతో పాటు అన్ని రంగాలలో రాణించాలి. భవిష్యత్తులో మీ తల్లిదండ్రులకు మీ గురువులకు గద్వాల ప్రాంతానికి మంచి పేరు ప్రతిష్టలు వచ్చే విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారులు, కోచ్ లు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# గద్వాలలోనే జిల్లా కోర్టుకు నిర్మాణ స్థలానికి కృషి

### - న్యాయవాదులకు డీకే అరుణ భరోసా



**గద్వాల మేజర్ న్యూస్ :** గద్వాల న్యాయవాదుల సంఘం జిల్లా కోర్టు నిర్మాణ స్థలం విషయం మరోసారి డీకే అరుణదృష్టికి తీసుకెళ్ళింది. బుధవారం సాయంత్రం తన నివాసంలో డీకే అరుణను సంఘం అధ్యక్షులు కావలి నరసింహులు ఆధ్వర్యంలో సీనియర్, జూనియర్ న్యాయవాదులు ప్రజలకు సంబందించిన ఈ సమస్య పై రాజకీయ నేతలు, జిల్లా ఉన్నతాధికారులు ఎలా వ్యవహరిస్తున్నారో తెలియజేసారు. డీకే అరుణ జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ తో మరియు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి ఫోన్ చేసి ఈ సమస్యను తీసుకెళ్లే ప్రయత్నం చేసారు. జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్లతో మాట్లాడుతూ ఎనిమిది, పది కిలోమీటర్లు కక్షిదారులు ఎలా వెళ్లగలుగుతారని ప్రశ్నించారు. ఎడాది పొడువున సాధారణ మంగళ, శుక్రవారాలతో పాటు జములమ్మ ఉత్సవాల సమయంలో అనంతపురం గుట్టప్రాంతానికి చేరుకోవడం ఎంత కష్టమవుతుందో ఆలోచించాలన్నారు. వీటికి అదనంగా భద్రతాపరమైన అంశాలు కూడా తోడవుతాయన్న విషయాన్ని ఎందుకు ఆలోచించడం లేదని కలెక్టర్, జాయింట్ కలెక్టర్లను ప్రశ్నించారు. ఈ సందర్భంగా సీనియర్ న్యాయవాదులు జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్లు ముందునుంచి ఈ సమస్యను ఏలా తప్పుదోవ పట్టిస్తున్నది డీకే అరుణ దృష్టికి తీసుకొచ్చారు. స్థానికంగా న్యాయం జరుగుతుందన్న నమ్మకం తమకు లేదని రాష్ట్ర స్థాయిలోనే ఈ సమస్యకు పరిష్కారం లభించేలా చూడాలని న్యాయవాదులు ఆమెను కోరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులతో తాను స్వయంగా మాట్లాడి సమస్య పరిష్కారానికి తప్పక కృషి చేస్తానని డీకే అరుణ మరో మారు న్యాయవాదులకు బరోసా ఇచ్చారు.

# శ్రీ కాత్యాయని దేవిగా భక్తులకు దర్శనమిచ్చిన వాసవి మాత



**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** పట్టణంలోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవి దేవాలయంలో ఆలయ ఫౌండర్ ట్రస్ట్ చైర్మన్ జూలూరి రమేష్ బాబు, ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. గురువారం 4 వ రోజు అమ్మవారు శ్రీ కాత్యాయని దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు, ఉదయం ప్రత్యేక పూజలు, అభిషేకాలు, దంపతలచే సామూహిక కుంకుమార్చన, సహస్ర నామ పారాయణంలు, చిన్నారులకు మెజీషయన్ ఆటల పోటీలు నిర్వహించారు. సంప్రదాయ బద్ధంగా దుస్తులు, అలంకారం తో దేవాలయానికి వచ్చిన మహిళల ను లక్కీ డ్రా ద్వారా ఎంపికైన వారికి రాచురు రాంమోహన్ సహకారంతో బహుమతులు అందజేశాయడం జరిగిందని దేవాలయం చైర్మన్ ఫౌండర్ ట్రస్టీ జూలూరి రమేష్ బాబు, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు గందె రవి లు తెలిపారు. ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షుడు రామకృష్ణ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయం చైర్మన్ రమేష్ బాబు, మహాసభ జిల్లా అధ్యక్షుడు రామకృష్ణ లు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం దాతల సహకారంతో, ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా నిర్వహించుకుంటున్నామని అన్నారు. ఆనతరం రామకృష్ణ ను, జిల్లా కమిటీ సభ్యులను దేవాలయం చైర్మన్, ఉత్సవ కమిటీ శాలువాతో సన్మానం చేశారు. ఆనతరం పెద్ద మంగళ హారతి,దాతల సహకారంతో భక్తులకు అన్నప్రసాద పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది, ఈ సంవత్సరం నవరాత్రి ఉత్సవాలలో యువత కీలక భూమిక పోషించడం జరిగిందని రమేష్ బాబు తెలిపారు. సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమలు ఉంటాయని దేవాలయం చైర్మన్ పౌండర్ ట్రస్టీ జూలూరి రమేష్ బాబు, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు గందె, కమిటీ సభ్యులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ సంఘం సభ్యులు, అనుబంధ సంఘాల నాయకులు సభ్యులు, మహిలలు తదితరులు ఉన్నారు.

# సెమినార్‌ను విజయవంతం చేయండి

**- ఎల్ఐసి-ఐసిఈయు, కల్వకుర్తి బ్రాంచ్ కార్యదర్శి లక్షణా చారి**



**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** కల్వకుర్తి పట్టణంలోని టీఎస్ యుటిఎఫ్ భవనంలో సెప్టెంబర్ 27వ తేదీ శనివారం ఉదయం 11 గంటలకు భారత రాజ్యాంగం, ఆర్థిక ప్రగతిలో ప్రభుత్వ రంగాలు అనే అంశాలపై ఎల్ఐసి-ఐసిఈయు ఆధ్వర్యంలో 33వ వార్షికోత్సవం సందర్భంగా సెమినార్ నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమానికి ముఖ్యవక్తలుగా సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్.వీరయ్య ఎన్ఈజెఐఎఫ్ సంయుక్త కార్యదర్శి జి.తిరుపతయ్య హాజరవుతున్నారని ఐసిఈయు కల్వకుర్తి బ్రాంచ్ కార్యదర్శి లక్షణాచారి గురువారం తెలిపారు. సెమినార్‌కు సంబంధించిన కరపత్రం భవన నిర్మాణ కార్మికులతో కలిసి విడుదల చేశారు. ఈ సెమినార్‌లో ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికులు, మేధావులు, రైతులు, యువకులు, విద్యార్థులు, ఎల్ఐసి ఏజెంట్లు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో ఎల్ఐసి- ఐసిఈయు కల్వకుర్తి బ్రాంచ్ అధ్యక్షులు హుస్సేన్ పాషా, కోశాధికారి నాగేష్ మరియు సిఐటియు జిల్లా అధ్యక్షులు బి ఆంజనేయులు భవననిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీనివాసులు, నాయకులు రాజు, ప్రభాకర్ రెడ్డి, వెంకటయ్య, యాదయ్య పాల్గొన్నారు.

# సిపిఐ జాతీయ సమితి సభ్యులుగా మూడోసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు : ఏం బాల నరసింహ



**నాగర్‌కర్నూల్, మేజర్‌న్యూస్:** ఈనెల,21 నుంచి 25 వరకు జరిగిన చండీగఢ్, పంజాబ్ రాష్ట్రంలో జరుగుతున్న సిపిఐ 25వ జాతీయ మహాసభలలో మూడోసారి జాతీయ కౌన్సిల్ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన కామ్రేడ్,, ఏం బాల నరసింహకి విప్లవ శుభాకాంక్షలు, ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ఉద్యమ నిర్మాణానికి ఎన్నిక ఎంతో ఉపయోగపడుతుందని ఆశిస్తూ ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా వ్యాప్తంగా ఎన్నో ఉద్యమాలు పోరాటాలు నిర్వహించి బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం అలుపెరుగని పోరాట నిర్వహిస్తున్న ఇంకా ఎన్నో ఉన్నత పదవులు చేరుకోవాలని ఆశిస్తూ, నాగర్ కర్నూల్ జిల్లా సిపిఐ పార్టీ, కౌన్సిల్ సభ్యులు, మరియు సిపిఐ అనుబంధ ప్రజా సంఘాల నాయకులు అందరూ హర్షం వ్యక్తం చేశారు.

# మామిళ్లపల్లి శ్రీ లక్ష్మీనరసింహ దేవస్థానం భూమి సర్వే హద్దులు ఖరారు



**ఉప్పునుంతల మేజర్ న్యూస్ :** తెలకపల్లి మండలంలోని సర్వేనెంబర్ 505లో ఉన్న మామిళ్లపల్లి శ్రీ లక్ష్మీనరసింహ దేవస్థానానికి చెందిన 19 ఎకరాలు 13 గుంటల భూమిని కబ్జా చేసి ఇండ్లు, వాణిజ్య సముదాయాలు నిర్మించారు. దేవస్థానం పాలకమండలి ఫిర్యాదు మేరకు జిల్లా సర్వే అధికారి సుదర్శన్, మండల సర్వే అధికారి హరీష్ రెడ్డి ఆధ్వర్యంలో అధికారుల బృందం భూమిని సర్వే నిర్వహించారు.అనంతరం దేవస్థానం భూమి హద్దులను నిర్ణయించారు. ఈ సందర్భంగా దేవస్థానం చైర్మన్ మాట్లాడుతూ ఆక్రమనకు గురైన తెలకపల్లి భూముల పై ఎమ్మెల్యేతో చర్చించి త్వరలో కార్యాచరణ ప్రకటిస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ వేముల నరసింహారావు, ఈవో నరసింహులు, పాలక మండల సభ్యులు చలమల గణేష్ గౌడ్, బుధగం శ్రీనివాసులు గౌడ్, చెవ్వ కృష్ణయ్య, ఆలయ క్లర్కు నాగరాజు, తెలకపల్లి మండల బీజేపీ అధ్యక్షులు చిన్నారెడ్డి, గ్రామస్థులు బాలరావు, రాజల్ రావు, సామ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి నుండి బిఆర్ఎస్‌లోకి చేరిన కృష్ణయ్య గౌడ్



**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్:** హైద్రాబాద్ లోని తెలంగాణ భవన్ లో మహబూబ్ నగర్ జిల్లా హన్వాడ మండలానికి చెందిన భారతీయ జనత పార్టీ సీనియర్ నాయకులు పిఎసిఎస్ వైస్ చైర్మన్ కృష్ణయ్య గౌడ్ మాజీ మంత్రి వి శ్రీనివాస్ గౌడ్ , ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి సమక్షంలో బిజెపి నుండి బిఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి బి.నరేందర్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ మండల అధ్యక్షులు డా.చెన్నయ్య, పి ఎసిఎస్ చైర్మన్ వెంకటయ్య, హరిచందర్, ఖాజన్ గౌడ్, మాజీ సర్పంచ్ వెంకన్న, అధ్యక్షుడు యాదయ్య గౌడ్, ప్రవీణ్ కుమార్ గౌడ్, తేజవర్ధన్, ఆటో వెంకటయ్య, బ్యాగరి చిన్న చెన్నయ్య, వేణు, ఆర్ రవీందర్, రాజు గౌడ్, రాజు మరియు తదితరులు పాల్గొన్నారు.

# అంబరాన్నంటిన బతుకమ్మ సంబరాలు : జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



**నాగర్‌కర్నూల్,మేజర్‌న్యూస్:** అంబరాన్నంటిన బతుకమ్మ సంబరాలు, పల్లెసంస్కృతి, భక్తిప్రతీకగా బతుకమ్మ, పూలనే పూజించే పండుగకు వేళాయె, అధికారయంత్రాంగం ఆధ్వర్యంలో ఘనంగా ఏర్పాట్లు, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, బతుకమ్మ కార్యక్రమంలో పాల్గొని మహిళలతో కలిసి ఉత్సాహంగా బతుకమ్మ ఆడారు, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ గురువారం బతుకమ్మ వేడుకల్లో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఆయన గౌరమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజల తర్వాత, ఆయన మహిళా ఉద్యోగులు, ఇతర మహిళలతో కలిసి బతుకమ్మ ఆడి, పాడారు. తెలంగాణ పల్లె సంస్కృతికి ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను ఘనంగా నిర్వహించేందుకు నాగర్‌కర్నూల్ జిల్లా పరిపాలన యంత్రాంగం ఏర్పాట్లు చేసింది. జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ స్వయంగా ఐడిఓసి ప్రాంగణంలో జరిగిన బతుకమ్మ వేడుకలకు హాజరై పూజలు చేసి ప్రారంభోత్సవం చేశారు. కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక. ముఖ్యంగా, తొమ్మిది రోజుల పాటు ఈ వేడుకలు జరుగుతాయి, ప్రతి రోజు ఒక ప్రత్యేక బతుకమ్మను చేసి, సాయంత్రం మహిళలందరూ కలిసి పాటలు పాడుతూ, బతుకమ్మ చుట్టూ తిరుగుతూ నృత్యం చేస్తారని జిల్లా కలెక్టర్ తెలిపినారు. ఈ పండుగ ప్రకృతిని, మహిళా శక్తిని గౌరవిస్తుంది,మహిళలు తొమ్మిది రోజుల పాటు బతుకమ్మ పువ్వులను సేకరించి వాటిని అలంకరించి మధ్యలో గౌరమ్మ విగ్రహాన్ని కూర్చోబెట్టి పూజలు చేస్తారు. ఇది భక్తి, శ్రద్ధలతో పాటు సామూహిక ఆనందానికి ప్రతీకగా నిలుస్తుందని కలెక్టర్ పేర్కొన్నారు. బతుకమ్మలో ఉపయోగించే గున్నెపువ్వు, తంగేడు, బంతి, గులాబీ, తులసి వంటి పువ్వులు మహిళల భక్తిని మాత్రమే కాదు, ప్రకృతితో అనుబంధాన్ని కూడా ప్రతిబింబిస్తాయని ఆయన వివరించారు. బతుకమ్మ పండుగ సమైక్యత, స్నేహభావం, పల్లె సంస్కృతి ప్రతిబింబమని గుర్తుచేశారు. పండుగను ఆనందంగా, జరుపుకోవాలని సూచించారు. సెప్టెంబర్ 30న జరిగే సద్దుల బతుకమ్మ వేడుకలను నాగర్‌కర్నూల్ ట్యాంక్ బండ్ వద్ద అంగరంగ వైభవంగా నిర్వహించి నిమజ్జనం చేసేందుకు ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేశాం. జిల్లాలోని మహిళలు స్వచ్ఛందంగా వచ్చి పాల్గొనాలని అన్నారు. కలెక్టర్ పూజలు పూర్తిచేసిన అనంతరం మహిళలతో కలిసి బొడ్డెమ్మలు వేసి ఆడారు. దీనితో వేడుకలకు మరింత ఉత్సాహం జోడించబడింది. మహిళలు సంప్రదాయ వేషధారణలో, పల్లె పాటలతో వాతావరణాన్ని రంజింపజేశారు. జిల్లా సాంస్కృతిక శాఖ కళాకారుల ఆటపాటల నృత్యాలు బతుకమ్మ సంబరాలకు బతుకమ్మ సంబరాలు మరింత శోభనీయంగా మారాయి. ఈ కార్యక్రమాన్ని జిల్లా గ్రామీణాభివృద్ధిశాఖ, మెప్మా ఆధ్వర్యంలో నిర్వహించారు. అడిషనల్ కలెక్టర్ పి అమరేందర్, డిఆర్డిఏ అదనపు పీడీ రాజేశ్వరి, జిల్లా సంక్షేమ శాఖ అధికారిని రాజేశ్వరి, జిల్లా మత్స్యశాఖ అధికారిని డాక్టర్ రజిని, డిఇఓ రమేష్ కుమార్ కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్ కలెక్టరేట్ లోని వివిధ శాఖల మహిళా ఉద్యోగులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రంథాలయాలు విజ్ఞాన బండా గారాలు - ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి





**చిన్నచింతకుంట చింతకుంట మేజర్‌న్యూస్:** గ్రంథాలయాలు విజ్ఞాన బండాగారాలని దేవరకద్ర నియోజకవర్గం ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి అన్నారు గురువారం ఎమ్మెల్యే స్వంత గ్రామమైన దమగ్నాపూర్ గ్రామంలో జిల్లా గ్రంథాలయం చైర్మన్ మల్లు నరసింహారెడ్డి తో కలిసి ఎమ్మెల్యే నూతన గ్రంథాలయ భవనము దు ను ప్రారంభించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రంథాలయాలు విజ్ఞాన బండాగారాలనీ వాటిని ప్రతి ఒక్కరు సద్వినియోగించుకుని విజ్ఞానవంతులు కావాలని ఎమ్మెల్యే అన్నారు రాబోవు తరాలకు మంచి నైపుణ్యము విద్యను అందించేందుకు ఎంతో ఉపయోగపడుతుందని చదువుకున్న యువతీ యువకులకు నిరుద్యోగులకు పోటీ ప్రపంచంలో గ్రంథాలయాలు కీలక పాత్ర పోషిస్తుందన్నారు. గ్రామీణ ప్రాంతాలలో గ్రంథాలయాలను విద్యార్థులు పాఠకులను సద్వినియోగం పుస్తక పఠనం ద్వారా మంచి విజ్ఞానాన్ని పెంపొందించుకోవచ్చన్నారు ప్రభుత్వము గ్రామీణ ప్రాంతాలలో విద్యా వనరులను మరింత విస్తరించేందుకు కృషి చేస్తుందని ఎమ్మెల్యే తెలిపారు. దేవరకద్ర మార్కెట్ కమిటీ చైర్మన్ కథలప్ప సింగల్ విండో చైర్మన్ సురేందర్ రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పల్లమర్రి నరేందర్ రెడ్డి మండల కాంగ్రెస్ నాయకులు ఎద్దుల మధుసూదన్ రెడ్డి అనిల్ రెడ్డి బాలకృష్ణారెడ్డి వెంకటన్న తదితరులు పాల్గొన్నారు.

# బిజ్వార్‌లో సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ పార్టీ సభ



**ఊటూర్ మేజర్ న్యూస్ :** ఊటూర్ మండలంలోని బిజ్వార్ శ్రామిక భవన్‌లో సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ పార్టీ ఆధ్వర్యంలో గ్రామ కార్యదర్శి సిద్దు అధ్యక్షతన సభ జరిగింది. రాష్ట్ర సెక్రటేరియట్ సభ్యుడు ఎం.కృష్ణ ముఖ్య వక్తగా మాట్లాడారు. ఆయన మాట్లాడుతూ, కుల నిర్మూలన ఆచరణాత్మక కార్యక్రమంలో భాగంగా సెప్టెంబర్ 24 నుండి 30 వరకు రాష్ట్రవ్యాప్తంగా సత్యశోధక్ సమాజ్ ఆవిర్భావ సభలు నిర్వహించనున్నట్లు తెలిపారు. సమసమాజ నిర్మాణం, సాంఘిక సమానత్వం, సామాజిక న్యాయం, ప్రజాస్వామిక విలువల కోసం అందరూ ఐక్యమవ్వాలని పిలుపునిచ్చారు. ప్రపంచంలో లేని కుల వ్యవస్థ భారత్‌లో ఉంది. కుల వ్యవస్థ ప్రజాస్వామ్య విలువలకు ఆటంకంగా మారింది. దీని మూలాలను ఛేదించడానికి కుల నిర్మూలన తప్పనిసరి అని ఆయన స్పష్టం చేశారు. 1873లో మహాత్మ జ్యోతిరావు పూలే సత్యశోధక్ సమాజ్ స్థాపించి చాతుర్వర్ణ వ్యవస్థకు వ్యతిరేకంగా ఉద్యమం ప్రారంభించిన విషయాన్ని గుర్తుచేశారు. సావిత్రిబాయి పూలే ద్వారా మహిళా విద్యకు నాంది పలికిన సంగతి, అంబేద్కర్%-%పూలే మార్గంలో సామాజిక మార్పు, కులాంతర వివాహాల ప్రోత్సాహం, రిజర్వేషన్ల కోసం పోరాటం కొనసాగిన అంశాలను ప్రస్తావించారు. నేటి తరానికి వీరిని ఆదర్శంగా తీసుకుని శ్రామిక%-%వర్గ దోపిడీ, బ్రాహ్మణీయ భావజాలానికి వ్యతిరేకంగా కట్టుబడి పోరాడాలని ఎం.కృష్ణ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్యదర్శి సలీమ్, పి.వై.ఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి సిద్దు, ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు కే.మల్లేష్, రైతు సంఘం నాయకులు లొట్టి గోవిందు, పొర్ల నరసింహులు, టి.ఎల్లప్ప, డి.రవి, బొడ్డ పాల నరసింహులు, గుయ్యలి రవి, పిరికి రాము తదితరులు పాల్గొన్నారు.

# పోలీసు పెట్రోల్ బంక్ గోడ పత్రికను ఆవిష్కరించిన జిల్లా ఎస్పీ :రావుల గిరిధర్



**వనపర్తి క్రైమ్ మేజర్‌న్యూస్:** గురువారం రోజు జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపిఎస్..పోలీసు పెట్రోల్ బంక్ ప్రచార గోడపత్రిక ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. పోలీసుశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పెట్రోల్ బంక్‌లో నాణ్యత, పరిమాణం ఎక్కడ కూడా తగ్గకుండా ఇందన్నాని పోలీసు పెట్రోల్ బంక్ లో పెట్రోల్, డిజిలు 24 గంటలు అందుబాటులో ఉంటుంది కాబట్టి వాహనాలలో నాణ్యమైన, కల్తీ లేని పెట్రోలును లేదా డీజిల్‌ను వాడితేనే ఇంజన్ చాలాకాలం నడుస్తుంది. రిపేర్లు తగ్గిపోతాయి, అనవసర ఖర్చులు తగ్గుతాయి, సమయం వృధా కాదు, నాణ్యతాప్రమాణాలను పాటించే డీజిల్, పెట్రోల్ వాహన యజమానులు, రైతులు తప్పనిసరిగా సద్వినియోగం చేసుకోవాలని ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ అదనపు ఎస్పీ, వీరారెడ్డి, డి సి డిసిఆర్బి డిఎస్పి, ఉమామహేశ్వరరావు, స్పెషల్ బ్రాంచ్ సిఐ, నరేష్, సిసిఎస్ సీఐ, రవిపాల్, ఇన్స్పెక్టర్లు, అప్పలనాయుడు, శ్రీనివాస్, వనపర్తి రూరల్ ఎస్సై, జలంధర్ రెడ్డి, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆలూరులో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తం

- రోడ్డుపై చెత్త సేకరించని పంచాయితీ కార్మికులు.
- పట్టించుకోని పాలకులు,అధికారులు.
- గ్రామ సమస్యలపై త్వరలో జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తాం.
- నడిగడ్డ హక్కుల పోరాట సమితి నాయకులు.



**గద్వాల టౌన్ మేజర్ న్యూస్:** గట్టు మండలంలోని ఆలూరు గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారిందని గ్రామంలో అనేక సమస్యలు ఉన్నా పట్టించుకునే నాధుడే లేరని సమస్యలు పరిష్కరించడంలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారని త్వరలోనే గ్రామ సమస్యలపై జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తామని నడిగడ్డ హక్కుల పోరాట సమితి నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...గ్రామంలో వీధి దీపాలు లేక చీకటిమయం అవుతుందని, డ్రైనేజీ వ్యవస్థ లోపంతో మురుగు మొత్తం నిండి దుర్వాసన వెదజల్లుతుందని, దీని ద్వారా ప్రజలు అనేక రోగాలు బారిన పడే అవకాశం ఉందన్నారు. గ్రామాల్లో సమయానికి తాగునీరు రాక ఇబ్బందులు పడుతున్నారని, గ్రామ పంచాయితీ కార్యదర్శి గ్రామ పాలన అభివృద్ధిపై తీవ్ర నిర్లక్ష్యం చేస్తున్నారని, అదే విధంగా పంచాయతీ వర్కర్లు గ్రామంలో రోడ్లపై ఉన్న చెత్తను తొలగించకుండా నీరుగారుస్తున్నారని మండిపడ్డారు. విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ కు చుట్టూ కంచె ఏర్పాటు లేక ప్రమాద భరితంగా మారిందని, అధికారులు స్పందించి వెంటనే కంచె ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. గ్రామంలో నెలకొన్న సమస్యల పరిష్కారం కొరకై త్వరలోనే జిల్లా కలెక్టర్ గారి దృష్టికి తీసుకెళ్లి ఫిర్యాదు చేస్తామని నడిగడ్డ హక్కుల పోరాట సమితి గ్రామ అధ్యక్షుడు పూల జమ్మన్న తెలిపారు. ఈ కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి గ్రామ నాయకులు వెంకట్రాములు, రఘుపతి, వీరన్న, ఈరన్న వెంకటన్న, తదితరులు పాల్గొన్నారు.

## ఈరాట్వన్ పల్లి పురాతన రామాలయం శివాలయాన్ని సందర్శించిన ఎంపీ, ఎమ్మెల్యే



**ఉప్పునుంతల మేజర్‌న్యూస్:** అచ్చంపేట నియోజకవర్గ పర్యటనలో భాగంగా ఎంపీ డాక్టర్ మల్లురవి, ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ఉప్పునుంతల మండలంలోని ఈరాట్వన్ పల్లి గ్రామంలో ఉన్న పురాతన రామాలయం, శివాలయంలను సందర్శించారు. ఆలయాలను అభివృద్ధి చేయడానికి నిధులు కేటాయించాలని ఎంపీ, ఎమ్మెల్యేకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఎంపీ ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆలయాల అభివృద్ధికి త్వరలో నిధులు కేటాయించి ఆలయాలకు పూర్వం వైభవం తీసుకువస్తామని గ్రామస్తులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కట్టా అనంతరెడ్డి, యువజన కాంగ్రెస్ మండల ఇంచార్జ్ శేఖర్ గౌడ్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు మెడమోని భాస్కర్, శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ లింగమయ్య, శంకర్, రామచంద్రయ్య, శ్రీను రాజు, అంజి రాములు, నరసింహ గౌడ్, లచ్చయ్య, తిరుపతయ్య, శేఖర్, గ్రామపంచాయతీ కార్యదర్శి శేఖర్, ఫీల్డ్ అసిస్టెంట్ రాముతో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

## జీఓ నంబర్ 28ను రద్దు చేయాలని ఎంపీ డాక్టర్ మల్లురవికి వినతి పత్రం అందజేత



**లింగాల, మేజర్ న్యూస్:** పాత పెన్షన్ ను పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి డాక్టర్ మల్లు రవికి టి జి సి పి ఎన్ ఈ యు రాష్ట్ర కోశాధికారి సనాతన బాలస్వామి ఆధ్వర్యంలో ఉద్యోగులు గురువారం లింగాలలో వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా రాష్ట్ర కోశాధికారి సనాతన బాలస్వామి మాట్లాడుతూ నూతన తెలంగాణ రాష్ట్రం ఏర్పడప్పుడు సిపిఎస్‌ను రద్దు చేసే అవకాశం ఉన్నప్పటికీ అప్పటి ప్రభుత్వం జీవో నెంబర్ 28 ద్వారా తిరిగి సిపిఎస్ ను అడాప్ట్ చేసుకోవడం జరిగిందని గుర్తు చేశారు. తద్వారా దాదాపు రెండు లక్షల మంది ఉద్యోగ ఉపాధ్యాయులు సిపిఎస్ బారిలో పడ్డారని, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం జీవో నెంబర్ 28 ను రద్దు చేయాలని, చనిపోయిన సిపిఎస్ కుటుంబాలను ఆదుకోవాలని అన్నారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని డాక్టర్ మల్లురవి కు సమర్పించారు సమర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు సందీప్ పులి జ్వాల, పచ్చి పాల సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలి

### - సీనియర్ సివిల్ జడ్జి వింధ్యా నాయక్



**నారాయణపేటజిల్లా ప్రతినిధి మేజర్‌న్యూస్:** ఆరోగ్యం పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని నారాయణపేట జిల్లా న్యాయసేవ లీగల్ సర్వీ సెస్ కార్య దర్శి,సీనియర్ సివిల్ జడ్జి వింద్యా నాయక్ అన్నారు. గురువారం నారాయణపేట జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో జిల్లా ఆస్పత్రిలో లీగల్ సర్వీసెస్ సంస్థ చైర్మన్ ఆదేశాలమేరకు లీగల్ సర్వీసెస్ సంస్థ సెక్రటరీ వింధ్య నాయక్ వరల్డ్ బీఫ్ డే విజ్ఞాన సదస్సును నిర్వహిం చారు. ఈ సందర్భంగా వింధ్య నాయక్ మాట్లాడుతూ ఆరో గ్యంపై జాగ్రత్తలు తీసుకోవా లన్నారు. ప్రస్తుతం ఉరుకుల పరుగుల జీవితంలో ఆరోగ్యం పట్ల ప్రతీ ఒక్కరు తగిన జాగ్ర త్తలు తీసుకోవాలనిఅన్నారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉప యోగించడం ద్వారా, చెవిటి వారికి వారి జీవనశైలిని మార్చడానికి, మెరుగుప రచడానికి అవకాశాలు ఉన్నాయని అన్నారు. చెవిటి, మూగవాళ్లకు సంబందించిన డాక్టర్స్ ను కలిసి సమస్యల ను అడిగి తెలుసుకున్నారు. ఈ బధిరుల హక్కులను, సంకేత భాష ప్రాముఖ్యతను గుర్తు చేస్తుందన్నారు. వారికి విద్య, ఉపాధి, సామాజిక సమానత్వం కల్పించాలని , బధిరులు సమాజానికి ఎంత గానో తోడ్పడగలరని, వారిని ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని తెలిపారు . ప్రతీ ఒక్కరూ మూడు నెలలకు ఒకసారి తమ ఆరోగ్యానికి సంబంధించిన పరీక్షలు చేయించుకోవాలని తెలిపా రు. మానసిక ఒత్తిళ్లను అధిగ మించేందుకు ప్రతీ రోజు క్రమం తప్పకుండా వ్యాయా మం, యోగ వంటివి చేస్తే ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. వ్యాధుల పట్ల అవ గాహనా, సామాన్య ప్రజలు ఏవిదంగా న్యాయం పొందాలి పలు చట్టాల గురించి తెలిపారు. కార్యక్రమంలో గవర్నమెంట్ హాస్పిటల్ సూపరింటెండెంట్ సంపత్ కుమార్ డాక్టర్లు ఆదిత్య అమృత్ అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ సురేష్, చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ లక్ష్మిపతి గౌడ్ , అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ నాగేశ్వరి, హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బాధ్యతగా విధులు నిర్వ ర్తించాలి. - అదనపు ఎస్పీ రియాజ్ హుల్ హక్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్‌న్యూస్:** బాధ్యతగా నిర్వర్తించాలని జిల్లా అదనపు ఎస్పీరియాజ్ అన్నారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకుగురువారం ఉదయం జిల్లా పోలీస్‌హెడ్‌క్వార్టర్స్‌లోని పరేడ్ మైదానంలో జిల్లా హెూంగార్డ్‌లకు ఇంచార్జ్ఆర్ఎస్సై మద్దయ్య ఆధ్వర్యంలో వీక్లీపరేడ్ నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి అదనపు ఎస్పీ రియాజ్ హుల్ హక్ హాజరై హెూంగార్డ్ సిబ్బంది చేసిన పరేడ్ ను, ఫుట్ డ్రిల్ ప్రదర్శనను పరి శీలించి, ఏమైనా సమస్యలు ఉన్నాయని అడిగి తెలు సుకుని ఎస్పీ దృష్టిలో ఉంచి పరిష్కరించడం జరుగు తుందని తెలిపారు. పరేడ్ పై ప్రతి ఒక్కరు పూర్తి అవగాహన కలిగి ఉండాలని, ప్రతి ఒక్కరి యూనిఫామ్ నీట్ టర్న్ అవుట్ కలిగిఉండాలని సిబ్బంది టర్నౌట్‌ను తనిఖీ చేషారు. అలాగే హెూంగార్డులు విధులు నిర్వర్తించే సమయంలో క్రమశిక్షణ, సమయపాలన కలిగి ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ హెూంగార్డులు పోలీసులతో సమానమని విధి నిర్వహణలో బాధ్యతగా విధులు నిర్వర్తించాలని తెలిపారు. విధులు నిర్వహించే సమయంలో అప్ర మత్తంగా ఉంటు ప్రజల మన్ననలు పొందే విధంగా విధులు నిర్వహించాలని తెలిపారు. పరాడ్ నిర్వహించడం వల్ల శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉంటారని ప్రతిరోజు తాను నిర్వహించే విధుల గురించి తెలుసుకోవడం జరుగుతుందని ఫిజికల్ ఫిట్నెస్‌తో పాటు సమయం దొరికినప్పుడు సిబ్బంది వ్యాయామం చేయడం అనేది చాలా ముఖ్యమని మంచి శక్తిసామర్థ్యాలతో అనారో గ్యానికి గురికాకుండా విధులు నిర్వర్తించడానికి మంచి అవ కాశం ఉంటుందని ఫిట్నెస్ను అనునిత్యం కాపాడుకోవా లన్నారు.మంచి జీవన విధా నాన్ని అవలంబించాలన్నారు రెగ్యులర్గా హెల్త్ చెకప్ చేయిం చుకోవాలన్నారు వ్యాయామా న్ని నిత్యజీవితంలోనూ భాగం చేసుకోవాలని తెలిపారు. ఈ వీక్లీ పరేడ్ కార్యక్రమంలో ఆర్ ఐ. నరసింహ,ఆర్ ఎస్సై లు శివ శంకర్, మద్దయ్య, శ్వేత, శిరీష కృష్ణ చైతన్య, హెూమ్ గార్డ్ ఆఫీసర్స్ మొదలవారు పాల్గొన్నారు.

## ఈవిఎం లకు కట్టుదిట్టమైన భద్రత - కలెక్టర్ పట్నాయక్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** నారాయణపేట జిల్లా కేంద్రంలో ఈవీఎం లు భద్రపరిచిన గోదాము కట్టు దిట్టమైన భద్రత మధ్య ఉం దని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నా యక్ తెలిపారు. గురువారం జిల్లా కేంద్రంలోని కొత్త బస్ స్టాండ్ ముందు గల ఈవీఎం గోదాములోని ఈవీఎంలను త్రైమాసిక తనిఖీలో భాగంగా జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను తో కలిసి అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో పరిశీలించారు. ఈవీఎంల రక్షణ, భద్రత కు సంబంధించిన ఏర్పాట్లపై సిబ్బందిని అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్ని కల సంఘం మార్గ నిర్దేశాల ప్రకారం ఎప్పటికప్పుడు ఈ వీ ఎం, వీవీ ప్యాట్ ల గోదాము ను తనిఖీ చేసి సమగ్ర నివేది కను పంపిస్తున్నట్లు ఆమె వెల్ల డించారు. అందులో భాగంగా నే గురువారం ఈవిఎం గోదా మును త్రైమాసిక తనిఖీ చేయడం జరిగిందన్నారు. గోదాములో ఏర్పాటు చేసిన కార్బన్ డై ఆక్సైడ్ ఎక్స్ టింగ్ షర్స్ కాల పరిమితి ముగిసి నట్లు గుర్తించిన కలెక్టర్ వాటి స్థానంలో కొత్త వాటిని అప్పటి కప్పుడే తెప్పించి గోదాములో పెట్టించారు. గోదాము ప్రహరీ గోడ కింది భాగం రంధ్రాలు పడటం గమనించిన కలెక్టర్ వెంటనే ఆర్ అండ్ బీ డీఈ ని పిలిపించి మరమ్మతు చేయించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ సీ సెక్షన్ అధికారులు అఖిల ప్రసన్న, రాణి దేవి, బీ ఆర్ ఎస్ నాయకులు సుదర్శన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షుడు సలీం, బిజెవైఎం నగర అధ్యక్షుడు జాజాపూర్ మణి శంకర్, టీడీపీ నాయకుడు రాఘవ చౌదరి, బిఎస్పీ నాయకులు పాల్గొన్నారు.

## మానపాడు వాసులకు త్రాగునీటి కష్టాలు తీరేదెప్పుడు



**అలంపూర్ మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల్ జిల్లా మానవపాడు మండల కేంద్రంలో.. తాగునీటి కోసం ప్రజలు గత ఐదు రోజులుగా తంటాలు పడుతున్న విషయం అందరికీ తెలిసిందే.. ఐదు రోజులుగా మిషన్ భగీరథ ద్వారా నీటి సరఫరా ఆగిపోవడంతో పాటు, స్థానిక మోటార్ల ద్వారా కూడా నీరు అందక ఇళ్లలో బిందెలు కాళీగా దర్శనమిస్తున్నాయి. బుధవారం ఉదయం మానవపాడు మండల ఎంపీడీవో కార్యాలయానికి చేరుకున్న ప్రజలు ఎంపీడీవో రాఘవ, మిషన్ భగీరథ ఏఈ తేజ లకు తమ బాధను చెప్పుకున్నారు. వర్షాకాలంలోనే ఇలా ఉంటే ఎండాకాలంలో పరిస్థితి ఎలా ఉంటుందో ఊహించుకోవడానికి భయమేస్తుందని ప్రజలు చర్చించుకుంటున్నారు. కనీసం కాలకృత్యాలకైనా నీళ్లు లేక ఇబ్బంది పడుతున్నామని దాహం తీర్చుకోడానికి నీళ్లు కొనుక్కోవాల్సి వస్తుందని వాపోయారు. దసరా సెలవుల కారణంగా బంధువులు విద్యార్థులు గ్రామానికి రావడంతో సమస్య మరింతగా పెరిగిందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో అధికారులు స్పందించక మిషన్ భగీరథ మోటర్లు సక్రమంగా పని చేయకపోవడం వల్ల సమస్య తలెత్తిందని తెలిపారు. ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి తక్షణమే నీటి సరఫరా పునరుద్ధరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో ప్రజలు శాంతించినట్లు తెలుస్తుంది.

# వికసించిన పేదింటి కుసుమం, డిఎస్పీగా ఎన్నికైన పాలవ్యాపారి బిడ్డ



**రేవల్లి మేజర్ న్యూస్ :** కష్టపడి చదివితే ఏమైనా సాధించొచ్చు అని ప్రతి రోజు ఉదయం, సాయంత్రం పాలవ్యాపారి చేసే ఓ పేదింటి బిడ్డ గ్రూప్ వన్ ఫలితాలలో డిఎస్పిగా ఎంపికయిన్ది. మండల పరిధిలో ని శానాయిపల్లి గ్రామానికి చెందిన మండ్ల నాగయ్య, పార్వతమ్మల పాలవ్యాపారం చేస్తూ కుటుంబ ని పోసించుకుంటున్నారు, వారి చిన్న కూతురు మండ్ల కవిత (25) ఇటీవల తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన గ్రూపువన్ ఫలితాలలో 48 ర్యాంక్ సాధించి డిఎస్పి గా ఉద్యోగం సంపాదించారు. 2014లో నాగర్ కర్నూల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి వరకు చదివి, పై చదువులకు బాసర ట్రిబుల్ ఐఐటీ లొ ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ గా పూర్తిచేసి, గ్రూపు వన్ కు ప్రిపేరయ్యారు. చిన్న వయసులో కష్టపడి చదివి పేదరికం నుండి ఉన్నత స్థాయికి ఎదిగిన కవితకు కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామస్తులు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## ఉప్పల ట్రస్ట్ ద్వారా ఆర్థిక సాయం అందజేత



**కల్వకుర్తి మేజర్న్యూస్:** మండలపరిధిలోని తర్నికల్ గ్రామానికి చెందిన కొప్పుసాయిలు అనారోగ్యంతో మృతిచెందారు. ఈ విషయాన్ని తర్నికల్ గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకుల ద్వారా తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ మృతుడి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ తక్షణసాయంగా 3వేల రూపాయల నగదును అందజేశారు. నియోజవర్గంలోని పేద ప్రజలకు ఏ ఆపద వచ్చిన తన వంతుగా ఉప్పల చారిటబుల్ట్రస్ట్ ద్వారా సహాయ సహకారాలు చేస్తున్నారని ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల మాజీ కో ఆప్షన్ సభ్యులు రుక్మొద్దీన్, బిఆర్ఎస్వి అధ్యక్షుడు దారమోని గణేష్, సీనియర్ పార్టీ నాయకులు తాళ్ల సురేష్ గౌడ్, దేవయ్య, కృష్ణ, కుమారా, రత్నం వెంకటయ్య, సాయిలు తదితరులు ఉన్నారు.

# గుర్తుతెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి



**ఊర్కొండ, మేజర్ న్యూస్:** గుర్తుతెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన ఊర్కొండ మండల పరిధిలోని ముచ్చర్ల పల్లి సమీపంలోని జాతీయ రహదారిపై బుధవారం రాత్రి చోటుచేసుకుంది. వివరల్లోకి వెళితే మండల పరిధిలో రాచాలపలి కళ్యాతండాకి చెందినపట్లావత్ శ్రీనివాస్ (46) బుధవారం రాత్రి జాతీయ రహదారిపై గుర్తుతెలియని వాహనం ఢీకొని అక్కడికక్కడే మృతి చెందారు. అదే రహదారిపై జడ్చర్ల నుండి కల్వకుర్తి వైపు వెళ్తున్న డీసీఎం రావడంతో డ్రైవర్ రోడ్డుపై ఉన్న మృతదేహాన్ని చూసి ఒక్కసారిగా బ్రేక్ వేయడంతో డిసిఎం అదుపుతప్పి బోల్తా పడింది. డ్రైవర్ కు స్వల్ప గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న స్థానిక ఎస్సై కృష్ణదేవ తమ సిబ్బందితో సంఘటన స్థాలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. రోడ్డుపై పడి ఉన్న డీసీఎంను పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఘటనపై కేసును నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై కృష్ణదేవ తెలిపారు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఎసై కృష్ణదేవ పేర్కొన్నారు.

# ఘనంగా దీన్ దయాల్ పండిత్ జన్మదిన వేడుకలు



**గోపాలపేట మేజర్ న్యూస్ :** దీన్ దయాల్ పండిత్ జన్మదిన వేడుకలు బిజెపి మండల శాఖ అధ్యక్షుడు పెద్దిరెడ్డి తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో గురువారం ఘనంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా మండల కేంద్రంలోని బస్టాండ్ దగ్గర ఆయన చిత్రపటానికి పూలమాల వేశారు ప్రతి ఒక్కరూ ప్రతి బూతులోని సభ్యులు ఒక్కొక్కరు ఒక మొక్క నాటాలని తెలిపారు ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ మండల మాజీ అధ్యక్షుడు అరవింద్ రెడ్డి మాజీ జనరల్ సెక్రెటరీ కేశవులు రాష్ట్ర గిరిజన మోర్చా నాయకుడు తిరుపతి నాయక్ మండల కోశాధికారి అనురాగ్ ఎస్సీ మోర్చా అధ్యక్షుడు పల్లె మహేష్ సీనియర్ నాయకులు నారాయణ ధర్మయ్య బూత్ అధ్యక్షులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గ్రూప్ 1 ఉద్యోగం సాధించిన మండల వాసి



**వంగూరు మేజర్ న్యూస్ :** మండలపరిధిలోని పోతారెడ్డి పల్లి గ్రామానికి చెందిన వావిలాల కాశన్న శకుంతల చిన్న కుమారుడు వావిలాల చిరంజీవి కి బుధవారం సాయంత్రం ప్రకటించిన గ్రూప్ 1 ఫలితాల్లో స్టేట్ (169) ర్యాంకు సాధించి (%ూజుూ%) (డిఎస్పీ క్యాడర్) అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరిడెంట్ పోస్టును దక్కించుకున్నారు. 1 నుండి 4 తరగతి వరకు పోతారెడ్డి పల్లి ప్రాథమిక పాఠశాలలో 5నుండి 10వరకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రఘుపతిపేట్లో ఇంటర్ నారాయణ కాలేజీ హైదరాబాద్లో బీటెక్ ఎంటెక్ ఐఐటీ మద్రాస్లో విద్యను అభ్యసించారు. 2013లో మొదటిసారిగ ఆర్అండ్ బిశాఖలో ఏఈఈగా ప్రభుత్వ ఉద్యోగం సాధించి నాగర్కర్నూల్లోవిధులు నిర్వహించారు. ప్రస్తుతం %ణజుజు%గా మహబూబ్నగర్లో పనిచేస్తున్నారు. ఆయనకు ఎక్సైజ్ డిపార్ట్మెంట్లో పెద్ద పోస్టు రావడం పట్ల కుటుంబీకులు సంతోషాన్ని వ్యక్తపరచగా గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

# రంగాపూర్లో క్రికెట్ పోటీలు



**వంగూరు మేజర్న్యూస్:** మండలపరిధిలోని రంగాపూర్ గ్రామంలో నేతాజీ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో1కె నమోయువరన్ కార్యక్రమం సందర్భం గా క్రికెట్ పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే రాష్ట్ర బిజెపి నాయకులు గువ్వల బాలరాజు హాజరై ప్రారంభించారు. అనంతరం క్రీడాకారులతో కలిసి గువ్వల బాలరాజు క్రికెట్ ఆడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువకులు క్రీడలకు ఆధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. క్రీడలు మానసిక ప్రశాంతతతో పాటు మంచి మార్గం వైపు వెళ్లే ఆలోచనను కలగజేస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు ఆనంద్ రెడ్డి రామకృష్ణారెడ్డి భీమయ్య ఈశ్వర్ రమేష్ సైదులు జగన్మోహన్ రెడ్డి సంతోష్ యాదవ్ పరమేష్ వెంకట్ స్వామి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## పెద్దకార్పాముల వాసవికన్యకా పరమేశ్వరి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి



**పెద్దకొత్తపల్లి. మేజర్ న్యూస్:** మండల పరిధిలోని పెద్దకర్పముల గ్రామంలోని శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ ఉత్సవాల్లో భాగంగా గురువారం కొల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కొల్లాపూర్ నియోజకవర్గ ప్రజలు పాడిపంటలు సమృద్ధిగా పండాలని, సుఖసంతోషాలతో జీవించాలని అమ్మవారిని ప్రార్థించారు. ఆలయ నిర్వాహకులు మాజీ ఎమ్మెల్యే హర్షవర్ధన్ రెడ్డికి ఘన స్వాగతం పలికారు. ప్రత్యేక పూజలు అనంతరం తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, భక్తులు పాల్గొని అమ్మవారి ఆశీస్సులు తీసుకొని ఆనందాన్ని వ్యక్తం చేశారు.

## సిపిఐ జాతీయ కౌన్సిల్ సభ్యుడిగా మూడోసారి ఏకగ్రీవంగా ఎన్నికైన ఏం. బాల నరసింహ



**పెద్దకొత్తపల్లి. మేజర్ న్యూస్:** పంజాబ్ రాష్ట్రంలోని చండీగఢ్ లొ సిపిఐ 25వ జాతీయ మహాసభలు ఈనెల 21 నుంచి 25 వరకు జరుగుతున్నాయి. ఈ మహాసభలలో ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా నాయకుడు కామ్రేడ్ ఏం. బాల నరసింహ మూడోసారి ఏకగ్రీవంగా సిపిఐ జాతీయ కౌన్సిల్ సభ్యుడిగా ఎన్నికయ్యారని సిపిఐ నాయకులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఎన్నో ఉద్యమాలు, పోరాటాలు నిర్వహించి బడుగు, బలహీన వర్గాల హక్కుల కోసం అలుపెరుగని పోరాటం కొనసాగిస్తున్న ఏం. బాల నరసింహఎన్నిక స్థానిక ఉద్యమాలకు బలాన్నిస్తుందని పార్టీవర్గాలు పేర్కొన్నాయి. ఈ సందర్భంగా నాగర్కర్నూల్ జిల్లా సిపిఐ పార్టీ, కౌన్సిల్ సభ్యులు, అనుబంధ ప్రజా సంఘాల నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు అభినందనలు తెలిపారు.

## గద్వాల నల్లకుంట శివాలయం పునర్నిర్మాణంకై విరాళం అందజేసిన బీజేపీ రాష్ట్ర నాయకులు,రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ సంగాల అయ్యపు రెడ్డి



జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని నల్లకుంటలోని శివాలయం పునర్నిర్మాణం రాతి కట్టడం చేపడుతున్న సందర్భంగా ఇట్టి నిర్మాణం కొరకు బుధవారం విరాళాల సేకరణలో భాగంగా శివాలయం పునర్నిర్మాణ కమీటీ సభ్యుల కోరిక మేరకు బీజేపీ రాష్ట్ర నాయకులు,రెడ్ క్రాస్ సొసైటీ జోగులాంబ గద్వాల జిల్లా చైర్మన్ సంగాల అయ్యపు రెడ్డి...రాతి కప్పు పై బండల మీద సేఫ్టీ స్లప్ మొత్తం నిర్మాణం చేయిస్తానని స్లాబ్ కు అయ్యే ఖర్చు మొత్తం గురించి చందా రూ.2.51.116/- (రెండు లక్షల యాభై ఒక్క వేయి నూటా పదహారు రూపాయలు). చందా వ్రాయడం జరిగింది. అయ్యపు రెడ్డి మరియు వారి కుటుంబానికి ఆ మహా పరమశివుని ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని ఆ భగవంతుని కోరుతూ అయ్యపు రెడ్డి కుటుంబ సభ్యులు అందరికీ ధన్యవాదాలు నల్లకుంట శివాలయం నిర్మాణ కమీటీ సభ్యులు ఆకాంక్షించారు... విరాళాల సేకరణలో నల్లకుంట శివాలయం కమిటీ చైర్మన్ పులిపాటి వెంకటేష్,ఉపాధ్యక్షులు గుమ్మడం గోపాల్,వెంకట్ రాములు టీచర్,నల్లారెడ్డి, కోశాధికారి శాసనూరు నాగరాజు శెట్టి,కార్యదర్శి రాజు వాల్మీకి,బాలాజీ కటిక,మంగలి బుచ్చన్న తదితరులు ఉన్నారు.

## సీయంఆర్ బియ్యం ఎగుమతి సమస్యను తీర్చిన ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డికి రైస్ మిల్లర్ల కృతజ్ఞతలు



**గద్వాల మేజర్ న్యూస్:** గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డిని కలిసిన మిల్లర్లు రైస్ మిల్లర్ల సీయంఆర్ బియ్యం సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకొని వెళ్లగా వెంటనే ఎమ్మెల్యే సివిల్ సప్లయర్స్ కమిషనర్ తో మరియు జిల్లా రెవెన్యూ కలెక్టర్ తో మాట్లాడి గద్వాల జిల్లా నుండి ఇతర జిల్లాలకు సీ.ఎం.ఆర్ బియ్యం ఎగుబడి (డెలివరీ) చేయుటకు పదివేల మెట్రికు టన్నులకు ఆర్డర్ ఇప్పించారు. కావున ఈ సమస్యను తీర్చినందు కు రైస్ మిల్లర్ల తరపున ఎమ్మెల్యేకి శాలువా కప్పి పుష్పగుచ్ఛం ఇచ్చి ఘనంగా సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ అధ్యక్షులు, శేఖర్ రెడ్డి, పాండు, నాయకులు సుదర్శన్ శెట్టి, శేఖరయ్య అంజిరెడ్డి రవిశంకర్ రైస్ మిల్లర్స్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## దసరా నవరాత్రి ఉత్సవాలకు అన్ని రకాల భద్రత చర్యలు

**- నెలవారి సమీక్షా సమావేశంలో జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు**



**గద్వాల మేజర్ న్యూస్ :** జిల్లా పోలీస్ కార్యాలయంలోనీ సమావేశ హాల్ నందు జిల్లా ఎస్పీ గురువారం పోలీసు అధికారులతో నెలవారి నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. దసరా నవరాత్రులు, బతుకమ్మ ఉత్సవాలు జరుగుతున్న క్రమంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, దసరా పండగను ప్రజలు మంచి వాతావరణంలో జరుపుకోవడానికి అన్ని రకాల భద్రత చర్యలను తీసుకోవాలని జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు, పోలీస్ అధికారులను ఆదేశించారు. అందులో భాగంగా గత నెలలో జిల్లా లో పోలీస్ స్టేషన్ ల వారీగా నమోదు అయిన కేసుల వివరాలు, ఆయా కేసులలో అధికారులు చెందించిన పురోగతిని పరిశీలించారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ కె. శంకర్, డి.ఎస్పీ. వై. మొగిలయ్య, ఎస్బి ఇన్స్పెక్టర్ నాగేశ్వర్ రెడ్డి, ఇన్స్పెక్టర్ ఆర్. రవి, పి.సి.ఆర్. ఇన్స్పెక్టర్ వి. సంపత్, అలంపూర్, గద్వాల్ సీఐ లు రవి బాబు, టంగటూరి శ్రీను, జిల్లా లోని అన్ని పోలీస్ స్టేషన్ ల ఎస్సై లు, ఐటీ, డీసీ అర్బీ విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## బావిలో పడి మహిళా మృతి

**లింగాల,మేజర్ న్యూస్:** ప్రమాదవశాత్తు బావిలో మునిగి మహిళా మృతి చెందిన ఘటన లింగాల మండల కేంద్రంలో గురవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన విరాల ప్రకారం లింగాల మండల కేంద్రానికి చెందిన తోళ్ళ తిరుపతమ్మ (43) బుధవారం సాయంత్రం పశువులకు నీళ్లు తాపేందుకు నీళ్ల బిందె తీసుకొని బావి దగ్గరికి వెళ్లి నీళ్లు ముంచుతుండగా కాలు జారీ ప్రమాదవశాత్తు బావిలో పడి మునిగిపోయింది. కుటుంబ సభ్యులు చుట్టుపక్కల వెతికిన ఎక్కడ కనిపించలేదు. గురువారం ఉదయము వెళ్లి బావి దగ్గర చూడగా తిరుపతమ్మ మృతదేహం కనిపించింది. తిరుపతమ్మ కుమారుడు సాయిబాబు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెంకటేష్ గౌడ్ తెలిపారు.

## దసరా సెలవుల్లో మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. ఎస్ఐ వి. సతీష్



**పెద్దకొత్తపల్లి. మేజర్ న్యూస్:** మండల ప్రజలు దసరా పండుగ సెలవుల్లో ఊరెళ్ళినప్పుడు ఇంటికి తాళాలు వేసి తగిన జాగ్రత్తలు తీసుకొని వెళ్లాలన్నారు. అనుమానాస్పద వ్యక్తులు కనిపించిన వెంటనే పోలీస్‌లకు సమాచారం ఇవ్వాలని పెద్దకొత్తపల్లి ఎస్ఐ వి. సతీష్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. సైబర్ ఇబ్బందులు నేరగాళ్ల అట్లా అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. దసరా సెలవులను పురస్కరించుకుని ప్రజలు ఊరెళ్ళే సమయంలో వారి గృహ భద్రతపై ప్రత్యేక జాగ్రత్తలు అవసరమన్నారు. ఇళ్లలో నగలు, డబ్బు వంటి విలువైన వస్తువులను ఇంట్లోనే ఉంచకుండబ్యాంకుల్లో ఉంచాలన్నారు. భద్రతాయుతమైన మార్గాల్లో ఉంచివెళ్లాలని సూచించారు. సెలవులకు వెళ్లేటప్పుడు ప్రతి విషయాన్ని సోషల్ మీడియాలో పెట్టవద్దని హెచ్చరించారు. ఇంటికి తాళాలు పెట్టి, అనవసరంగా సోషియల్ మీడియా ద్వారా ఇప్పుడు వెళ్ళిపోతున్నాం వంటి సమాచారాన్ని పంచుకోవద్దని సూచిస్తున్నాం. గ్రామాల్లో అనుమానాస్పద వ్యక్తులు తిరుగుతున్నట్లు గమనిస్తే వెంటనే స్థానిక పోలీస్ శాఖకు సమాచారం ఇవ్వాలనుచేశారు.పండుగ ముసుగులో గొర్రెలు, మేకల దొంగతనాలు, ఇతర చోరీ ఘటనలు జరిగే అవకాశం ఉన్నందున పెంపకదారులకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. దసరా సెలవుల్లో చిన్నపిల్లలు చెరువులు, కుంటలు, వాగుల దగ్గరకు పోకూడదని, తల్లిదండ్రులు ఈ విషయాలను గమనించి జాగ్రత్తగా చూడవలసిందిగా సూచించారు. పోలీస్ శాఖకు ఫోన్ ద్వారా తక్షణ సమాచారం అందజేయడానికి,అత్యవసరమే అయితే 100 నంబర్ కాల్ చేసి సహాయం పొందాలని తెలిపారు.

## ఉత్సవాలతో భక్తి శ్రద్ధలు పెంపొందించాలి బిఎస్పి యోగేష్ గౌతం



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** ఉత్సవాలు ప్రశాంతంగా జరుపుకుని ప్రజల్లో భక్తిని పెంపొందించేలా నిర్వహించాలని జిల్లా ఎస్పి యోగేష్ గౌతం కోరారు.గురువారం నారాయణపేట పట్టణంలోని ఎస్ ఎస్ కే సమాజ్ మడి ఈశ్వర్ మందిర్ లో దేవీ నవరాత్రుల సందర్భంగా అమ్మవారికి ఎస్పి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడు తు ఉత్సవాలను భక్తి శ్రద్ధల తో జరుపుకోవాలని అన్నా రు.ఆదర్శంగా నిలుస్తు భక్తిని పెంపొందించాలని సూచించా రు.ఈ సందర్భంగా ఎస్పి ని ఎస్ ఎస్ కే సమాజ్ కమిటీ సభ్యులు శాలువాతో ఘనం గా సన్మానించారు.ఉత్సవాల సందర్భంగా నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని ఎస్పి ప్రారంబించారు.ఈకార్యక్రమంలో ఎస్ ఎస్ కే.సమాజ్ సి ఎం సి సభ్యులు నందు నామాజీ, వినోద్ చౌద్రి,ప్రకాష్,స్థానిక సభ్యులుతిర్మల్,సుభాష్,విజయ్ నామాజీ ,బాల్ రాజ్, రమేష్,శంకర్,సచిన్ తది తరులు పాల్గొన్నారు.

## కబ్జాదారులపై చర్యలు తీసుకోవాలి
### దేవాలయ భూమిని ప్లాట్లుగా మార్చి విక్రయానికి పాల్పడుతున్న దానిని వెంటనే నిలుపుదల చేయాలి
### ధరూర్ తహశీల్దార్ కు వినతి పత్రం అందజేసిన నడిగడ్డ హక్కుల పోరాట సమితి నాయకులు



**ధరూర్ మేజర్ న్యూస్:** మండల పరిధిలోని నీలహల్లి గ్రామంలో శ్రీఆంజనేయస్వామి దేవాలయ ఇనాం భూమి కబ్జాదారుల చేతిలో ఆక్రమణకు గురైందని కబ్జాకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని నడిగడ్డ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో గ్రామస్తులు ధరూర్ తహశీల్దార్ కు వినతిపత్రం అందజేసి కబ్జాకు గరైన భూమిని తిరిగి ఆలయానికి చెందే విధంగా చూడాలని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్వే నంబర్ 355లోని 5 ఎకరాల 16 గుంటల భూమిని ప్రస్తుతం రాజకీయ నాయకుల అండదండలతో కబ్జాకోరులు కాజేయాలని కుట్ర చేస్తున్నారని, దేవస్థానం భూమిని రియల్ ఎస్టేట్ గా మారుస్తూ కబ్జాకు పాల్పడడటమే కాక గ్రామ ప్రజలను నయ వంచనకు గురి చేస్తున్నారని తెలిపారు. గ్రామంలో ఉన్న నాయకులు ఏకమై రాత్రికి రాత్రే పొలాన్ని చదును చేయించి ఆక్రమణకు పాల్పడ్డారన్నారు. ఇప్పటికే ఈ భూమి వ్యవహారం కోర్టు పరిధిలో ఉందని, సంబంధం లేని కిష్టాచారిపై దత్తపుత్రుడిగా చిత్రీకరించి కొత్త నాటకానికి తెరలేపారన్నారు. దేవాలయ భూమిని ప్లాట్లుగా మార్చి విక్రయాలకు పాల్పడుతున్నారని వెంటనే దాన్ని నిలుపుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ విషయంపై అధికారులు స్పందించి కబ్జాదారులపై చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి నాయకులు మునెప్ప, మల్దకల్, సుభాష్, రామకృష్ణ, జగదీష్, చిలుక మునెప్ప, మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## మంత్రుల పర్యటనను విజయవంతం చేయాలి
### - జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్






**వంగూరు మేజర్‌న్యూస్:** మండలపరిధిలోని కొండారెడ్డిపల్లి గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు శంకుస్థాపనల కై ఈనెల 29వ తేదీ సోమవారం విచ్చేస్తున్న రాష్ట్ర మంత్రుల పర్యటనను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం కొండారెడ్డిపల్లి గ్రామంలో జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ అదనపు కలెక్టర్ దేవసహాయంతో కలిసి గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి పనులను ప్రత్యక్షంగా పరిశీలించారు. అనంతరం గ్రామపంచాయతీ కార్యాలయంలో అధికారులు ప్రజాప్రతినిధులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కొండారెడ్డిపల్లి గ్రామ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం రూ.91.71కోట్ల రూపాయల అంచనా వ్యయంతో 18 రకాల అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ అభివృద్ధికార్యక్రమాల ప్రారంభోత్సవాలు శంకుస్థాపనలను రాష్ట్ర మంత్రులు నిర్వహించ నున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు దామోదర్ రాజనర్సింహ జూపల్లి కృష్ణారావు వాకాటి శ్రీహరి ఎంపీ మల్లు రవి ఎమ్మెల్సీ కూచుకుళ్ళ దామోదర్ రెడ్డి ఎమ్మెల్యేలు డాక్టర్ వంశీకృష్ణ కసిరెడ్డి నారాయణరెడ్డి డాక్టర్ కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి ఇతర ప్రజా ప్రతినిధులు పాల్గొననున్నారని తెలిపారు. గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతం కావాలని ప్రారంభోత్సవాలు శంకుస్థాపన కార్యక్రమాలను పకడ్బందీగా నిర్వహించేందుకు సంబంధిత శాఖల అధికారులు కృషి చేయాలని ఆదేశించారు. గత కొద్దినెలలుగా కొన్ని శాఖలు చురుకుగా పనులు పూర్తి చేసినందుకు ఆయా శాఖల అధికారులను జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. మంత్రుల పర్యటనలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ స్పష్టంచేశారు. ప్రోటోకాల్ సమస్యలు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని పనుల పురోగతి వివరాలతో అధికారులు సిద్ధంగా ఉండాలని సూచించారు. ప్రధానంగా పాల శీతలీకరణ కేంద్రం ప్రారంభోత్సవం నూతనంగా ఏర్పాటు చేసిన బ్యాంక్ ప్రారంభం చిల్డ్రన్స్ పార్క్ వ్యాయామశాల ఆర్ఎంపీ రోడ్డు వంటి అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు అదనంగా చేపట్టబోయే వివిధ అభివృద్ధి పనుల శంకుస్థాపనలకు పక్కాగా ఏర్పాట్లు చేయాలని ఆయన ఆదేశించారు. అభివృద్ధి పనుల నాణ్యతకు ప్రాధాన్యం ఇవ్వాలని ప్రజలకు అందే సౌకర్యాలు అన్ని విధాలుగా ఉపయోగకరంగా ఉండేలా ప్రతి శాఖ అధికారి ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. ఇట్టి కార్యక్రమాల ద్వారా కొండారెడ్డిపల్లి గ్రామం సమగ్రాభివృద్ధి దిశగా ముందుకు సాగుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత జిల్లా మండల అధికారులు నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## దీన్ దయాళ్ స్ఫూర్తితో ముందుకు సాగుదాం
### - బిజెపి జిల్లా కార్యదర్శి ఉజ్జెల్లి కనకరాజు



**మాగనూర్ మేజర్ న్యూస్ :** పండిత్ దీన్ దయాళ్ స్ఫూర్తితో ముందుకు సాగుదామని బిజెపి జిల్లా కార్యదర్శి ఉజ్జెల్లి కనకరాజు పేర్కొన్నారు. జన్‌సంఘ్ వ్యవస్థాపకులు దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతి పురస్కరించుకుని గురువారం మండల కేంద్రంలో ఉమ్మడి మండల బీజేపీ శాఖ అధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఆనంతరం ఇటీవల జిల్లా కమిటీలో జిల్లా కార్యదర్శి గా నియమకం అయినా ఉజ్జెల్లి కనకరాజు ను బిజెపి ఉమ్మడి మండలాల నాయకులు కార్యకర్తలు శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ దేశసేవనే జీవిత పరమావధిగా కార్యకర్తల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్న మహోన్నత వ్యక్తి దిన్ దయలన్నారు. భారతీయ జనసంఘ సిద్ధాంతాలు లేవన్న వారి నోర్లు ముగించడానికి ఏకాత్మతా మానవతవాదం అనే సిద్ధాంతాన్ని ప్రతిపాదించాడన్ని సేవలను కొనియాడారు. ఇప్పుడు ప్రధాని మోదీ అట్టడుగు వర్గాలకు అనేక సంక్షేమ పథకాలు అందాలనే లక్ష్యంతో బీజేపీ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. అంత్యోదయ సిద్ధాంతానికి అనుగుణంగా భాజాపా ముందుకెళ్తుందని అన్నారు. దీన్ దయాళ్ ఆశయా సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేసి ,గ్రామ స్థాయిలో బిజెపిని బలోపేతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మండల అధ్యక్షులు నల్లే నర్సప్ప, మాజీ అధ్యక్షులు జయానంద్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శులు డి రాఘవేంద్ర, తిమ్మప్ప, ప్రతాప్ రెడ్డి, దండు భీంరాజ్, మండల కార్యవర్గ సభ్యులు మల్లేష్, ఆంజప్ప ,కృష్ణయ్య, వెంకటప్ప, శివాజీ ,బూత్ అధ్యక్షులు వీరేష్, కేశవరెడ్డి, బుర్ర రమేష్, మహేష్ నర్సింహా, పరుశురాం, శీను, లక్ష్మణ్ అశోక్, బిజెపి ఉమ్మడి మండలాల నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఐజ లో పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ జయంతి



**ఐజ మేజర్ న్యూస్ :** భారతీయ జనతా పార్టీ ఆలోచనలకు బలమైన పునాది వేసిన మహనీయుడు పండిట్ దీనదయాళ్ జయంతి నీ ఐజ లో ఘనంగా నిర్వహించిన గద్వాల జిల్లా మాజీ అధ్యక్షులు ఎస్.రామచంద్రారెడ్డి మరియు జిల్లా ఉపాధ్యక్షులు సంఘాల సంజీవరెడ్డి బిజెపి నాయకులు, అనంతరం ఎస్.రామచంద్రారెడ్డి మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ ఆలోచనలకు బలమైన పునాది వేసిన మహనీయుడు పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ, ఆయన సిద్ధాంతం ఏకాత్మ మానవతావాదం దేశ రాజకీయ, సామాజిక జీవన విధానానికి మార్గదర్శకంగా నిలిచింది. ప్రతి పేదవాడి, అణగారిన వాడి వద్దకు ప్రభుత్వ పథకాలు చేరి, సమాజంలో చివరి వాడికీ న్యాయం జరగాలి అన్నదే ఆయన ఆశయం,స్వార్థం లేకుండా దేశసేవ కోసం ఆయన తన జీవితాన్ని అంకితం చేసుకున్నారు. ఆఖరి మనిషి ముఖం మీద చిరునవ్వు కనిపించాలి అనేది ఆయన జీవిత తపన. పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయకి జయంతి సందర్భంగా నివాళులు తెలియజేస్తూ, ఆయన చూపిన మార్గంలో నడవడానికి సంకల్పం వ్యక్తం చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో కంపాటి భగత్ రెడ్డి, అయిజ మండల అధ్యక్షులు గోపాలకృష్ణ, కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు భీమ్ సెన్ రావు, సీనియర్ నాయకులు సురేష్, అయిజ పట్టణ ఉపాధ్యక్షులు లక్ష్మణ్ గౌడ్, ఠాగూర్ తిమ్మప్ప, టి.నరసింహులు, వీర రాఘవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ జిల్లా కార్యాలయంలో పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ జయంతి వేడుకలు



**గద్వాల మేజర్ న్యూస్ :** గద్వాల బీజేపీ జిల్లా కార్యాలయంలో గురువారం బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు,మహబూబ్ నగర్ ఎంపీ డీకే.అరుణ ఆధ్వర్యంలో భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకుడు, తత్వవేత్త పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ జయంతి పార్టీ ముఖ్య నాయకులతో కలిసి ఘనంగా నిర్వహించారు. పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ గారి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. దేశ హితమే లక్ష్యంగా ఏకాత్మసిద్ధాంతాన్ని రూపొందించిన గొప్ప నాయకుడు దిన్ దయాళ్ జీ, ఆశయ సాధనకు కృషి చేయాల్సిన బాధ్యత మనదరిపై ఉన్నది, ప్రస్తుత, భవితరాలకు కూడా పండిట్ దిన్ దయాల్ ఆదర్శ ప్రాయుడు అని డీకే.అరుణ అన్నారు.

## ఘనంగా పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ గారి జయంతి



**రాజోలి మేజర్ న్యూస్:** భారతీయ జనతా పార్టీ రాజోలి మండల అధ్యక్షులు కే శశి కుమార్ ఆధ్వర్యంలో, జిల్లా ఉపాధ్యక్షుడు సంజీవరెడ్డి ఈరోజు పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ గారికి జయంతి సందర్భంగా, నివాళులు అర్పించడం జరిగింది ఈ సందర్భంగా ఉపాధ్యక్షుడు సంజీవరెడ్డి మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ ఆలోచనలకు బలమైన పునాది వేసిన మహనీయుడు పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ గారు. ఆయన సిద్ధాంతం "ఏకాత్మ మానవతావాదం" దేశ రాజకీయ, సామాజిక జీవన విధానానికి మార్గదర్శకంగా నిలిచింది. ప్రతి పేదవాడి, అణగారిన వాడి వద్దకు ప్రభుత్వ పథకాలు చేరి, సమాజంలో చివరి వాడికీ న్యాయం జరగాలి అన్నదే ఆయన ఆశయం. స్వార్థం లేకుండా దేశసేవ కోసం ఆయన తన జీవితాన్ని అంకితం చేసుకున్నారు. "ఆఖరి మనిషి ముఖం మీద చిరునవ్వు కనిపించాలి" అనేది ఆయన జీవిత తపన. పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ గారికి జయంతి సందర్భంగా నివాళులు తెలియజేస్తూ, ఆయన చూపిన మార్గంలో నడవడానికి సంకల్పం వ్యక్తం చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి గోవిందరాజులు, కోశాధికారి రాజేష్, తిరుమలేష్ వెంకటేష్ ఈసీ రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com



## ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ కి భారత రత్న అవార్డు ఇవ్వాలి.



**కల్వకుర్తి మేజర్ న్యూస్** : ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ కి భారత రత్న అవార్డు ఇవ్వాలని మార్కండేయ పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షుడు మేకల రాజేందర్ ప్రభుత్వాన్ని కోరారు. తెలంగాణ జాతిపిత కొండా లక్ష్మణ్ బాపూజీ 110 జయంతి ఉత్సవాలు సామాజిక తెలంగాణ వారోత్సవాలలో భాగంగా గురువారం కల్వకుర్తిలో జిల్లా సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో శ్రీ మార్కండేయ పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షుడు మేకల రాజేందర్ అధ్యక్షతన సదస్సు నిర్వహించడం జరిగింది. కొండా లక్ష్మణ్ బాపూజీ తెలంగాణ రాష్ట్రం పట్ల ఆయన నిబద్ధతను ఆయన పోరాటపటిమను కొనియాడారు, ఈ కార్యక్రమంలో సంఘం కార్యదర్శి మకం రమేష్ , కోశాధికారి గంజి ప్రసాద్, గంజి మురళి, బోడ నరసింహ, కర్నె జంగయ్య, గోషికే అమరేందర్, నామాని రమేష్, ప్రకాష్, కోట ఆనంద్, హరీష్, స్వాతిన్, రవికుమార్ జిల్లా నరేందర్ కర్నాట లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ జాతిపిత కొండ లక్ష్మణ్ బాబు జి 110 వ జయంతి



**అచ్చంపేట మేజర్ న్యూస్** : తెలంగాణ జాతిపిత కొండా లక్ష్మణ్ బాపూజీ 110 వ జయంతి ఉత్సవాలు సామాజిక తెలంగాణ వారోత్సవాలలో భాగంగా గురువారం నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట పట్టణంలో పద్మశాలి సంఘం అధ్యక్షులు కోట కిషోర్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. కొండా లక్ష్మణ్ బాపూజీ తెలంగాణ రాష్ట్రం పట్ల ఆయన నిబద్ధతను ఆయన పోరాటపటిమను కొనియాడుతూ రానున్న భవిష్యత్ తరాలకు బాపూజీ చరిత్రను స్ఫూర్తి పొందేలా ట్యాంక్ బండ్ బాపూజీ విగ్రహం వద్ద జరిగే సామాజిక తెలంగాణ ఉత్సవాల్లో పాల్గోనాలని గోడ పత్రికలు విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కొండా లక్ష్మణ్ బాపూజీ ఫెడరేషన్ చైర్మన్ రాపోలు జ్ఞానేశ్వర్ పాల్గొని సామాజిక తెలంగాణ పట్ల మన సమాజం ఇతర బీసీ కుల సంఘాలతో కలిసి ప్రయాణం చేస్తూ సామాజిక తెలంగాణ సాధించే దిశగా అందరూ భాగస్వాములు కావాలని ఇతర బీసీ కులాలతో మమేకమవుతూ కార్యాచరణ చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో శివాలయం అధ్యక్షుడు వనం పర్వతాలు, మహిళ సంఘం అధ్యక్షురాలు దాసపత్రి శకుంతల, దాసు శ్రీనివాసులు, కర్నాటి రాములు, వనం గీత, హైమావతి, ప్రశాంతి, సత్యనారాయణ, వేణు, నర్సింహ, రమేష్, భానుప్రసాద్, రవికుమార్, నరేందర్, లోకేష్ లు పాల్గొన్నారు.

## పండిట్ దీన్ దయల్ ఉపాధ్యాయ ఆశయాలను కొనసాగిద్దాం
## - పి శ్రీనివాస్ రెడ్డి జిల్లా అధ్యక్షులు



**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్** : భారతీయ జనతా పార్టీ వ్యవస్థాపకులు పండిట్ దీన్ దయలు ఉపాధ్యాయ జన్మదిన వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు పి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ దీన్ దయాల్ ఆశయాలను ప్రతి ఒక్కరు కొనసాగించాలని అన్నారు.పండిత్ దీన్ దయల్ జన్మదిన సందర్భంగా సేవాపక్వాడ కార్యక్రమంలో భాగంగా రూరల్ మండలం చౌదర్పల్లి గ్రామంలో స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమం కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు శ్రీనివాసరెడ్డి, పాండురంగ రెడ్డి, అంజయ్య, మండల పార్టీ అధ్యక్షుడు గంగన్న, మాజీ మండల పార్టీ అధ్యక్షులు రాజు గౌడ్, మండల జనరల్ సెక్రెటరీ రఘుగౌడ్, మీడియా కన్వీనర్ సతీష్, జిల్లా కౌన్సిల్ మెంబర్ యాదగిరి, చౌదర్పల్లి బూత్ అధ్యక్షులు నాయకులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ కళాభవన్ స్థలాన్ని రక్షించాలని
## బిజెపి జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి కి వినతి



**పాలమూరు మేజర్ న్యూస్:** అంబేద్కర్ కళాభవనం ప్రాంగణంలో ఉర్దూగర్ నిర్మాణాన్ని చేపట్టవద్దని అంబేద్కర్ కళాభవన స్థలాన్ని పరిరక్షించాలని కోరుతూ కళాభవనం పరిరక్షణ సమితి జేపీసీ ఆధ్వర్యంలో బిజెపి జిల్లా అధ్యక్షులు పి శ్రీనివాస్ రెడ్డికి గురువారం వినతిపత్రం అందజేశారు. వెలతి పత్రంఇచ్చిన వారిలో కలాభావనం పరిరక్షణ కమిటీ జేపీసీ, ఎస్సీ, ఎస్టీ, బీసీ దళిత బహుజన ప్రజా సంఘాల ప్రతినిధులు చైర్మన్ సింగిరెడ్డి పరమేశ్వర్, కన్వీనర్ పాతూరి రమేష్, కో కన్వీనర్ ఎర్ర నరసింహ,బిసి నాయకులు, సతీష్, పడకంటి యాదగిరి, కే వినయ్ కుమార్ పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



**గోపాలపేట మేజర్ న్యూస్** : గోపాలపేట మండలం జయన్న తిరుమలాపురం గ్రామానికి చెందిన లక్ష్మయ్య(45 )రోడ్డు ప్రమాదంలో మృతి చెందినట్లు ఎస్సై నరేష్ కుమార్ తెలిపారు వివరాలు ఎలా ఉన్నాయి గ్రామానికి చెందిన లక్ష్మయ్య వనపర్తికి వెళ్లాలని బస్టాండ్ దగ్గర వచ్చి రేమద్దుల నుండి వస్తున్న రాకాసి మనోహర్ రెడ్డి పాల ఆటోను ఎక్కి వనపర్తికి వెళ్లుచుండగా మార్గమధ్యంలోని మున్నూరు గ్రామ సమీపంలో ఉన్న మూల మలుపు దగ్గర ఆటో నుండి ప్రమాదవశాత్తు కింద పడగా అతనికి తలకు బలమైన గాయమైంది అతనిని వెంటనే వనపర్తి ప్రభుత్వ ఆసుపత్రికి అదే ఆటోలో తీసుకొనివెల్లగా అక్కడ వైద్యులు పరీక్షించి పరిస్థితి విషమిచ్చిందని మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ కు తీసుకువెళ్లాలని చెప్పగా అతనిని హైదరాబాదుకు తీసుకొని వెళుచుండగా మార్గమధ్యంలోనే మృతి చెందాడని భార్య కావాలి యాదమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## పెండింగ్ దరఖాస్తుల పరిష్కారంకు చర్యలు
## తీసుకోవాలి - జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి



**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్:** భూ భారతి, రెవెన్యూ సదస్సులలో స్వీకరించిన పెండింగ్ దరఖాస్తులను పరిష్కారం కు చర్యలు తీసుకోవాలని తహశీల్దార్ లను జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశించారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో తహశీల్దార్ లతో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రెవెన్యూ సదస్సులు, భూభారతిలో వచ్చిన అప్లికేషన్లను త్వరితగతిన పూర్తయ్యేలా చూడాలని, రిజెక్ట్ అయిన అప్లికేషన్లు, పరిష్కరించిన అప్లికేషన్లు, పెండింగ్లో ఉన్న అప్లికేషన్ల వివరాలను మండలాల వారీగా జిల్లా కలెక్టర్ సంబంధిత మండల తహశీల్దార్ లను అడిగి తెలుసుకున్నారు. ఏ ఒక్క అప్లికేషన్ ను పెండింగ్ లో పెట్టకుండా వెంటనే పూర్తి చేయాలని తహశీల్దార్ లను కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, ఆర్.డి.ఓ. నవీన్, సర్వే అండ్ ల్యాండ్ సహాయ సంచాలకులు కిషన్ రావు, తహసీల్దార్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## హెూంగార్డ్స్ సంక్షేమంపై దృష్టి : ఎస్పీ డి. జానకి



**పాలమూరు మేజర్ న్యూస్:** పోలీసు విభాగంలో కీలక పాత్ర పోషిస్తున్న హెూంగార్డుల సంక్షేమం పట్ల ప్రభుత్వం దృష్టి సారించిందని ఎస్పీడీ జానకి అన్నారు. గురువారం పోలీస్ విభాగంలోని హెూంగార్డ్ ఆఫీసర్లకు రెయిన్ కోట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజా భద్రతలో భాగంగా వర్షం, ఎండ, చలి ఏ సందర్భం లోనైనా కేటాయించిన విధుల్లో నిమగ్నం అయి సేవాలదించడంలో ముందు బాగాన ఉంటారని కొనియాడారు. పండుగలు, ప్రత్యేక బందోబస్తు సందర్భాల్లోనూ నిరంతరం సేవలు అందిస్తున్నారని గుర్తు చేశారు.హెూంగార్డుల సౌకర్యాలు, భద్రత, భవిష్యత్తు కోసం ప్రభుత్వం, పోలీస్శాఖలు కట్టుబడి ఉన్నాయని, అవసరమైనచర్యలు కొనసాగుతున్నాయన్నారు. నిబద్ధత సేవల తో పోలీస్ వ్యవస్థ మరింత బలోపేతం అవుతుందని స్పష్టం చేశారు.కార్యక్రమంలో అడ్మిన్ ఆర్.ఐ కృష్ణయ్య, హెూంగార్డ్స్ ఆర్.ఐ. శ్రీ నగేష్, హెూం గార్డు లు పాల్గొన్నారు.

## "బ్రతుకు జీవుడా"తృటిలో తప్పిన ప్రమాదం



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** ఓరైతుకు త్రుటిలో పెను ప్రమాదం తప్పింది.గురువారం మండల పరిధిలోని అమ్మాపూర్ గ్రామానికి చెందిన ఓ రైతు పొట్టకూటి కోసం సీతాఫలాలను సేకరించి తన ద్విచక్ర వాహనం పైన అమ్మకానికి తీసుకువస్తుండగా,మండల కేంద్రంలో రద్దీగా ఉండే అంబేద్కర్ చౌరస్తాలో తన ద్విచక్ర వాహనం కాస్త అదుపుతప్పి క్రింద పడిపోయాడు ,ప్రక్కనుంచి ఓ బొలెరో వాహనం వెళ్లిపోయింది.ఒక్క క్షణంలో ఆ రైతుకు పెను ప్రమాదం తప్పింది.అక్కడున్నవారు రైతుకు సహాయం చేయగా అక్కడ నుంచి బ్రతుకు జీవుడా అని వెళ్ళిపోయాడు.

## రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు గురుకుల విద్యార్థి ఎంపిక



**కొత్త కోట రూరల్ మేజర్ న్యూస్** : 35వ సబ్ జూనియర్స్ కబడ్డీ పోటీలకు కొత్తకోట సాంఘిక సంక్షేమ గురుకుల విద్యార్థి ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ మాధవి తెలిపారు. ఈనెల 14వ తేదీన వనపర్తి జిల్లా సూర్యచంద్ర స్కూల్లో నిర్వహించినటువంటి సబ్ జూనియర్ కబడ్డీ సెలక్షన్స్ లో వీర రాఘవపురం గ్రామానికి చెందిన మొగులన్న కుమార్తె నిక్షిత అనే విద్యార్థి పాల్గొని రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం జరిగింది ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఎంపికైనటువంటి విద్యార్థి రేపు 25 నుండి 28 వరకు నిజాంబాద్ జిల్లా ముక్పాల్ లో జరగబోయే సబ్ జూనియర్స్ రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలలో ఆడనుంది అన్నారు విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు చాలా అవసరమని క్రీడలలో రాణించిన వారు అన్ని రంగాలలో రాణిస్తారని వారన్నారు ఎంపికైనటువంటి విద్యార్థినిని ఉపాధ్యాయ బృందం పీడీ స్వప్న పిఈటీ దివ్య అభినందించారు.

# ఘనంగా భవానిమాతకు బోనాలు



**నవాబుపేట్ మేజర్న్యూస్:** మండల పరిధిలోని కొల్లూరు గ్రామంలోని భవాని మాతాకు గురువారం ఘనంగా బండ్లు బోనాలు జరిగాయి.ఈ సందర్భంగా గ్రామ భక్తులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, బోనంను సమర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రఘు గుప్తా, చందర్ నాయక్, వాసు యాదవ్ రఘుగౌడ్, సత్యంగౌడ్ తదితర గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## బాల్యవివాహాలనునిర్మూలించాలి : డిప్యూటీ లీగల్
## ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ డి కృష్ణయ్య.



**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్** : బాల్యవివాహాలను నిర్మూలించాలి అని డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ డి కృష్ణయ్య అన్నారు. జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ జిల్లా కార్యదర్శి వి రజని ఆదేశాలనుసారం గురువారం వనపర్తి జిల్లాలోని చిట్యాల గ్రామం లో ఉన్న ప్రగతి ఐటిఐ కళాశాలలో విద్యార్థులకు చట్టాలపై అవగాహన సదస్సు జరిగింది. ఈ సదస్సులో ఆయన మాట్లాడుతూ బాల్య వివాహాల నిషేధ చట్టం, బాల కార్మికుల నిర్మూలన చట్టం, మోటార్ వెహికల్ చట్టం, మరియు పోక్సో చట్టం గురించి విద్యార్థులకు తెలియజేశారు. ఉచిత న్యాయ సలహాల కొరకు 15100 టోల్ ఫ్రీ నెంబర్ ను సంప్రదించవచ్చు అని తెలియజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయుడు రాజు మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛత హై సేవా కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపాలిటీ
## అధికారులు ప్రజా ప్రతినిధులు



**కొత్తకోట రూరల్ మేజర్న్యూస్:** ప్రభుత్వం చాలా ప్రతిష్టంగా నిర్వహించబోతున్న స్వచ్ఛత హైసేవ స్వచ్ఛ ఉత్సవంలో భాగంగా సెప్టెంబర్ 25-09-2025 గురువారం ఉదయం 9:00 గంటలకు ఏక్ దిన్ ఏక్గంట ఎక్సాత్ నినాదంతో కొత్తకోట పట్టణ పురపాలక సంఘ కార్యాలయం నుండి ర్యాలీగా బయలుదేరి వెంకటగిరి టెంపుల్ రోడ్డు వరకు చేరుకొని అక్కడ చెత్తను శుభ్రపరచడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు, కమిషనర్ సయిదయ్య, మున్సిపల్ సిబ్బంది, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## ఆర్థిక ఇబ్బందులతో ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య



**గోపాలపేట మేజర్ న్యూస్** : గోపాలపేట మండల కేంద్రంలోని హరిజనవాడ కాలనీకి చెందిన ధ్యారం పోగు రామచంద్రి ( 41) తన వ్యవసాయ పొలంలో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై నరేష్ కుమార్ తెలిపారు గ్రామానికి చెందిన రామచంద్రి ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతూ బుధవారం సాయంత్రం ఆత్మహత్య చేసుకున్నాడు అని భార్య ధ్యారం పోగు విజయ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని పోస్టుమార్టం అనంతరం శవాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు ఎస్సై తెలిపారు.

## వనపర్తి సంస్థాన వారసుడిని మర్యాద పూర్వకంగా కలిసిన జిల్లా ఎస్పీ: రావుల గిరిధర్

### సంస్థాన విశేషాలను తెలిపిన రాజా కృష్ణదేవరావు



**వనపర్తి క్రైమ్ మేజర్ న్యూస్ :** గురువారం రోజు వనపర్తి సంస్థాన వారసుడైన రాజా కృష్ణదేవరావు ని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్. నాగవరం ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా పూల మొక్కను అందజేశారు. 450సంవత్సరాలకు పైగా సాగిన వనపర్తి సంస్థాన విశేషాలను గూర్చి వారు మాట్లాడుకున్నారు. సంస్థానాధీశులు తమ పాలనా కాలంలో ప్రజలకు అవసరమైన వ్యవసాయ వాణిజ్య తాగు సాగునీటి సౌకర్యాలు కల్పించడమే గాక సాహిత్య సాంస్కృతిక సాంకేతిక పరిజ్ఞానానికి పెద్దపీట వేసిన వివరాలను గుర్తుకు చేసుకున్నారు."సూగూరు సిక్క"పేరున వనపర్తి సంస్థానానికి ప్రత్యేక కరెన్సీని ఏర్పాటు చేసుకొని అది నిజాం రాష్ట్రంలో చెల్లుబాటు అయ్యేలా అనుమతులు ఉండేవని తెలిపారు. వనపర్తి పట్టణ మరియు జిల్లాలోని శాంతి భద్రతల గురించి రాజా కృష్ణదేవరావు ఎస్పీని అడిగి తెలుసుకున్నారు. ఏదేని అవసరమైనపుడు తమవంతు సహకారం అందజేస్తామని రాజా వారు ఎస్పీ కి తెలిపారు. ఈ కార్యక్రమంలో పబ్లిక్ ప్రాసిక్యూటర్, కిరణ్ కుమార్, రిజర్వ్ ఇన్స్పెక్టర్, అప్పలనాయుడు, వనపర్తి పట్టణ ఎస్సై, హరిప్రసాద్, తదితరులు ఉన్నారు.

## ప్రయాణికులకు ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక బస్సులు. : డిపో మేనేజర్ సుభాషిని



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** దసరా పండుగ సందర్భంగా ప్రయాణికులకు ఇబ్బందులు తలెత్తకుండా కల్వకుర్తి డిపో నుండి ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు కల్వకుర్తి డిపో మేనేజర్ సుభాషిని తెలిపారు. గురువారం కల్వకుర్తి డిపో కార్యాలయంలో ఆమె విలేకరులతో మాట్లాడారు. ప్రత్యేక బస్సుల్లో మాత్రమే అదనపు చార్జీలు ఉంటాయని మిగతా బస్సుల్లో ప్రయాణికులకు యధావిధిగా చార్జీలు ఉంటాయని తెలిపారు, ప్రయాణికుల కోసం త్రాగునీరు, టాయిలెట్స్ వసతులు కల్పించినట్లు డిపో మేనేజర్ సుభాషిని పేర్కొన్నారు, అదేవిధంగా పేద ప్రజలు, విద్యార్థులు, విహారయాత్రలు చూసేందుకు డోనర్ లు ముందుకు రావాలని ఆమె కోరారు, దసరా పండుగ సందర్భంగా ఈనెల 27 నుండి అక్టోబర్ ఆరవ తేదీ వరకు ప్రయాణికుల కోసం లక్కీ డిప్ ఉంటుందని సద్వినియోగం చేసుకోవాలని కోరారు, డీలక్స్, మెట్రో డీలక్స్, సూపర్ లగ్జరీ, ఏసి బస్సులలో ప్రయాణం చేసిన ప్రయాణికులకు మాత్రమే ఈ అవకాశం ఉంటుందని, ప్రయాణికులు బస్సు దిగేటప్పుడు బస్టాండ్ లో ఉన్న లక్కీ డిప్పు బాక్సులో తమ టికెట్టు వెనకాల అడ్రస్ ఫోన్ నెంబర్ రాసి అందులో వేయాలని తెలిపారు, అక్టోబర్ 8వ తేదీన జిల్లా ఆర్ఎం కార్యాలయంలో లక్కీ డీప్ డ్రా చేయడం జరుగుతుందని తెలిపారు, మొదటి బహుమతి 25వేలు, రెండో బహుమతి 15వేలు, మూడో బహుమతి 10వేలు ఇవ్వడం జరుగుతుందని డిపో మేనేజర్ సుభాషిని పేర్కొన్నారు, ఈ అవకాశాన్ని ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

## హెచ్ఐవి అవగాహనపై కళాజాత ప్రదర్శన



**ఊట్కూర్ మేజర్ న్యూస్ :** జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జయచంద్ర మోహన్ పర్యవేక్షణలో, వెన్నెల కల్చరల్ అకాడమీ కళాకారులు గురువారం ఊట్కూర్ మండల కేంద్రంలోని బస్టాండ్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వద్ద హెచ్ఐవి%-%ఎయిడ్స్ నియంత్రణపై కళాజాత ప్రదర్శనలు నిర్వహించారు.ప్రదర్శనలో కళాకారులు పాటల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. హెచ్ఐవి సోకే మార్గాలుగా కలుషిత సిరంజీల వినియోగం, కలుషిత రక్తమార్పిడి, అసురక్షిత లైంగిక సంబంధాలు, అలాగే హెచ్ఐవి బారిన పడ్డ తల్లి నుండి బిడ్డకు వ్యాప్తి చెందడం ప్రధాన కారణాలని వివరించారు. యువతి%-%యువకులు పెళ్లి ముందు బ్రహ్మచర్యం పాటించాలిని, పెళ్లి తర్వాత భార్యాభర్తలు పరస్పర నమ్మకంతో జీవించాలిని సూచించారు. అనివార్యంగా అసురక్షిత లైంగిక సంబంధాలు పెట్టుకోవాల్సిన సందర్భంలో కండోమ్ వాడాలని స్పష్టంగా తెలియజేశారు.హెచ్ఐవి సంబంధిత అనుమానాలపై 1097 టోల్‌ఫ్రీ నంబర్‌కు కాల్ చేసి సమాధానాలు పొందవచ్చుని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యసిబ్బంది, సత్యం ప్రకాష్ రెడ్డి, శ్రీధర్, వెన్నెల కల్చరల్ అకాడమీ డైరెక్టర్ రవిశంకర్ నరసింహ, చెన్నయ్య, వెంకటేశ్, ఝాన్సీ, ఎంపీడీవో, వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు నరసింహులు, అశ్వినీ, కృష్ణ, నోవా, లక్ష్మణ్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## కాత్యాయిని దేవిగా అమ్మవారు. ముివైభవంగా ప్రత్యేక పూజలు.



**వనపర్తి, మేజర్ న్యూస్ :** శరన్నవరాత్రుల సందర్భంగా గురువారం వనపర్తి జిల్లా కేంద్రంలో నాలుగవ రోజు దుర్గాదేవి అమ్మవారు కాత్యాయిని దేవి రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా ఉన్న వివిధ మండపాల్లో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతీ పూజామండపం వద్ద ఉదయం నుండే భక్తజనం అమ్మవారిని దర్శించుకునేందుకు తరలివచ్చారు. ఆలయాలలో, కళ్యాణమండపాలలో, ప్రత్యేకంగా వేసిన మండపాలలో శోభాయమానంగా అలంకరించిన కాత్యాయిని దేవి మూర్తులు భక్తులను ఆకట్టుకున్నాయి. భక్తులు పెద్ద సంఖ్యలో పాలు, పానకం, చక్కెర పొంగలి, పులిహోర, సద్దులు వంటి నైవేద్యాలను సమర్పించారు. అన్నదాన కార్యక్రమాలు కూడా జరిపారు. వనపర్తిలోని ప్రధానంగా: బసవన్న గడ్డ శివాలయం, హనుమాన్ యూత్,కృష్ణదేవరాయ నగర్, బండారు వారి వీధి, శ్రీ కన్యకా పరమేశ్వరి దేవాలయం, హనుమాన్ టెకిడి, పాత యూకో బ్యాంక్, వల్లబ్ నగర్, రాంనగర్ కాలనీ, పానగల్ రోడ్డు, ఆర్టీసీ కాలనీ, వెంకటేశ్వర దేవాలయం, జిల్లాలోని పలు ప్రాంతాలలో అమ్మవారికి నిత్యపూజలు, విశేష హోమాలు, కుంకుమార్చనలు నిర్వహించారు. సాయంత్రం సమయంలో శ్రీ చండీ హోమం, లలితా సహస్రనామ పారాయణం వంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. చిన్నారులు, మహిళలు సంప్రదాయ వస్త్రధారణతో పాల్గొని ఉత్సవానికే కొత్త ఒరవడి తీసుకొచ్చారు. అన్నదానంలో భాగంగా వేలాదిమంది భక్తులకు ప్రసాదాల పంపిణీ, బండారు వారి వీధి, బసవన్న గడ్డ హనుమాన్ యూత్, రాంనగర్ కాలనీ లలో అన్నదానం చేశారు . స్థానిక యువసంఘాలు, మహిళా సంఘాలు, సేవా సంస్థలు ఈ కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొన్నాయి. భద్రత సౌకర్యాలు: పట్టణంలో పోలీస్ శాఖ, మున్సిపల్ సిబ్బంది, స్వచ్ఛంద సంస్థల సహకారంతో ట్రాఫిక్ నియంత్రణ, పరిశుభ్రత, శుభ్రత నిర్వహణలో విశేషంగా పాలు పంచుకున్నారు. కాత్యాయిని దేవి మహిమ: హిందూ శాస్త్రాల ప్రకారం, కాత్యాయిని దేవి అనగా ధర్మసంస్థాపనకై అవతరించిన శక్తి. రాక్షస సంహారానికి అవతరించిన అమ్మవారు, భక్తులకు ధైర్యం, విజయశీలత ప్రసాదిస్తారని పురాణాలు చెబుతున్నాయి.

## ఎంబిబిఎస్ సాధించిన పేద విద్యార్థికి ఆర్థిక సహాయం




**గండీడ్ మేజర్ న్యూస్:** మహబూబ్ నగర్ జిల్లా హన్వాడ మండలం టంకర గ్రామానికి చెందిన కామారం నవనీత అనే అమ్మాయి నీట్ మొదటి దశలో ఎంబిబిఎస్ సాధించి మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో ప్రభుత్వ మెడికల్ కళాశాలలో అడ్మిషన్ తీసుకోవడం జరిగింది. అమ్మాయి కుటుంబం పేదరికంతో రెక్కాడితే గాని డొక్కాడని పరిస్థితి వాళ్లది కనీసం ఉండడానికి ఇల్లు కూడా లేదు ప్రస్తుతం పూరి గుడిసెలో జీవనం కొనసాగిస్తున్నారు.గండీడ్ మండల కేంద్రంలో ఆర్థిక సహాయం అందించిన ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా మరియు వివిధ మండలాల నాయకులు అమ్మాయిని గురువారం రోజు సన్మానం చేసి 31 వేల ఆర్థిక సహాయం చేయడం జరిగింది. అమ్మాయి మాట్లాడుతూ నేను వైద్య విద్యలో రాణించిన తర్వాత పేద ప్రజలకు సేవ చేస్తానని అన్నారు. పేద కుటుంబంలో పుట్టి ఎంబీబీఎస్ సీటు సాధించిన నవనితను ఆదర్శంగా తీసుకొని బడుగు బలహీన వర్గాల పిల్లలు అందరు కూడా బాగా చదువుకోవాలని ఉన్నతమైన స్థానంలో స్థిరపడాలని వివిధ పార్టీల నాయకులు,సంఘాల నాయకులు,విద్యావంతులు పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జితేందర్ రెడ్డి, ఉమ్మడి గండీడ్ మండలం మాజీ ఎంపీపీ శాంతి రంగ్యా, మండల పిఏసిఎస్ చైర్మన్ లక్ష్మీనారాయణ, గండీడ్ మండల ఎంఈఓ రుద్రారం జనార్ధన్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు కప్లాపూర్ ఆశన్న, ఉమ్మడి పాలమూరు జిల్లా అంబేద్కర్ సంఘం అధ్యక్షులు పగిద్యాల్ బోరు కృష్ణయ్య, గండీడ్ మండల భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు గుముడాల చెన్నయ్య, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కామి వెంకటరాములు, మధు గౌడ్,అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షులు హస్నాబాద్ వెంకటయ్య, ఎంఆర్పిఎస్ మండల అధికార ప్రతినిధి జె.వివేకానంద్, కొడంగల్ నియోజకవర్గ అంబేద్కర్ సంఘం ప్రధాన కార్యదర్శి గౌరగల్ల కృష్ణ మౌర్య, ర్యాకం కేశవులు, మరికల్ వెంకట్రాములు, చాకలి శ్రీనివాస్, మైసగల్ల రాము రావణ్ ధర్మ, టీచర్ గోపాల్, జనార్ధన్, శంకర్, కేశవులు, మహిపాల్, తదితరులు పాల్గొన్నారు.

## స్కూలు, కళాశాల విద్యార్థుల డ్రాప్ అవుట్లపై దృష్టి సారించాలి.

### - విద్యాశాఖ అధికారులకు జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశం.

**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** జిల్లాలోని అన్ని పాఠశాలలు, జూనియర్ కళాశాలలో విద్యార్థుల డ్రాప్ అవుట్లపై దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. గురువారం కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్లో అపార్ ఐడి క్రియేషన్, విద్యార్థుల డ్రాప్ అవుట్లు సహా తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ జిల్లా పాఠశాల విద్యాశాఖ, ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారులతో సమీక్షించారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని పాఠశాలలు, జూనియర్ కళాశాలలో విద్యార్థుల డ్రాప్ అవుట్లపై దృష్టి సారించాలని ఆదేశించారు. విద్యార్థుల డ్రాప్ అవుట్ల కారణంగా ముఖ్యంగా అమ్మాయిల్లో బాల్య వివాహాలు జరిగే అవకాశం ఉందని కాబట్టి దీనిపై ప్రధానంగా దృష్టి సాదించాలన్నారు. విద్యార్థుల డ్రాప్ అవుట్లను తగ్గించడానికి ప్రతి పాఠశాల, కళాశాల స్థాయిలో క్రమం తప్పని పర్యవేక్షణ ఉండాలని, ఏ విద్యార్థి చదువు మానేయకుండా తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. అలాగే విద్యార్థుల హాజరు, విద్యా నాణ్యత పెంపుదలపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆయన అన్నారు. జిల్లా లో పాఠశాల, కళాశాలల వారీగా డ్రాప్ అవుట్ విద్యార్థుల వివరాలకు సంబంధించి నివేదిక సమర్పించాలని ఆదేశించారు. డ్రాప్ అవుట్ అయిన విద్యార్థుల్లో ఎవరెవరు ఎక్కడ చేరారు, ఇంకా ఎటు చేరకుండా ఉన్న విద్యార్థులెవరు అనే విషయంపై ఫోకస్ చేయాలన్నారు. తద్వారా అమ్మాయిల బాల్య వివాహాలను తగ్గించేందుకు అవకాశం ఉంటుందన్నారు. విద్యార్థుల డ్రాప్ అవుట్లను తగ్గించి, అడ్మిషన్లు పెరిగే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇక అన్ని పాఠశాలల్లో, కళాశాలలో అపార్ ఐడి జనరేషన్ వేగవంతం చేయాలన్నారు. అపార్ జనరేషన్ ప్రక్రియలో విద్యార్థుల ఆధార్ కార్డులో, పదో తరగతి సర్టిఫికెట్లో వివరాల మిస్ మ్యాచ్ కారణంగా పూర్తి చేయలేకపోతున్నామని పలువురు కలెక్టర్ కు నివేదించగా, ఒకరోజు విద్యార్థుల కోసం ఆధార్ క్యాంపు ఏర్పాటు చేయించాలని ఆదేశించారు. అదేవిదంగా, యుడైస్ లో విద్యార్థుల వివరాలను అప్డేట్ చేయాలని సూచించారు. అదేవిధంగా విద్యార్థుల అటెండెన్స్ శాతం మెరుగుపడాలని ఆదేశించారు. సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి అబ్దుల్ ఘని, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి అంజయ్య, ఎంఈఓ లు, ప్రిన్సిపల్స్, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జంగమోనీపల్లి గ్రామంలో ఈ నెల 30న సివిల్ రైట్స్ డే నిర్వహించాలి : బీఎస్పీ



**తెలకపల్లి మేజర్‌న్యూస్:** బహుజన సమాజ్ పార్టీ(బిఎస్పీ) ఆధ్వర్యంలో నాగర్ కర్నూల్ డివిజన్, తెల్కపల్లి మండలం డిప్యూటీ తహసిల్దార్ పట్టాభి నాయక్ వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో బిఎస్పీ రాష్ట్ర మాజీ ఈసీ మెంబర్ పృధ్వీరాజ్ మాట్లాడుతూ జంగమోనిపల్లి గ్రామంలో దుర్గామాత నవరాత్రుల సందర్భంగా బీసీ(గొల్ల కులస్తులకు), ఎస్సీ(మాల కులస్తులకు) మధ్య జరిగిన కుల వివక్ష సంఘటన దురదృష్టకరం అన్నారు. ప్రపంచం ముందుకు పోతుంటే మన దేశంలో ఇంకా కుల,మత వివక్షతలు కొనసాగటాన్ని బిఎస్పీ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని అన్నారు. పాఠ్య పుస్తకాల్లో చిన్నపటి నుండి అంటరానితనం నేరం అనీ చదువుకుంటున్నాము తప్ప ఆచరణలో అది సాధ్యం అవ్వలేదని విమర్శించారు. దేశానికి ఇంకొన్ని రోజుల్లో స్వాతంత్ర్యం సిద్ధించి 100 సం. రాలు రాబోతుందని, ఐనా దేశంలో ఇంకా కుల, మత, లింగ వివక్షతలు ఉండటం తీవ్ర అభ్యంతరం అనీ స్పష్టం చేశారు. అన్ని కులస్తుల మధ్యన సహోదరభవం పెంపొంది, ఐక్యమతంతో ఉండాల్సిన రోజులు ఇవీ అనీ పేర్కొన్నారు. గుడి దగ్గర, బడి దగ్గర, రచ్చకట్టల దగ్గర కుల వివక్షలను పాలక పార్టీలు రూపుమాపాలని కోరారు. అట్లాగే అణగారిన, అణచివేయబడిన, బడుగు బలహీన వర్గాల ప్రజలకు చట్టం తరపున ఇవ్వాల్సిన ప్రతి రక్షణ ప్రభుత్వం కల్పించాలని డిమాండ్ చేశారు. గ్రామాల్లో ప్రతి నెల 30వ తేదీన సివిల్ రైట్స్ డే నిర్వహిస్తూ, ప్రజలకు వారికి ఉండే హక్కులపై అవగాహన కల్పించాలని – అట్లాగే జంగమోనిపల్లి గ్రామంలో ఖచ్చితంగా సివిల్ రైట్స్ డే ను నిర్వహించాలని డిప్యూటీ తహశీల్దార్ ను కోరారు. ఈ కార్యక్రమంలో బిఎస్పీ నాగర్ కర్నూల్ జిల్లా ఇంచార్జీ కళ్యాణ్, అసెంబ్లీ కమిటీ ప్రధాన కార్యదర్శి బోనాసి భాస్కర్, తెల్కపల్లి మండల నాయకులు నాగరాజు, నాయకులు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## జి అర్ బ్రదర్స్ మాతృ మూర్తి దశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొన : మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** వనపర్తి పట్టణం, నాగవరంకి చెందిన బీ అర్ యస్ పార్టీ సీనియర్ నాయకులు జి అర్ బ్రదర్స్ మాతృమూర్తి జింకల లక్ష్మి దేవమ్మ దశ దినకర్మ కార్యక్రమానికి హాజరై చిత్ర పటానికి నివాళులు అర్పించిన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి వారి,కుటుంబ సభ్యులకు ప్రగాఢసానుభూతి తెలియజేశారు. మాజీ మంత్రి వెంట మండల పార్టీ అధ్యక్షుడు కే. మాణిక్యం, మాజీ కౌన్సిలర్ నాగన్న యాదవ్, లక్ష్మీనారాయణ, చిట్యాల రాము, పెద్దముక్కుల రవి , వెంకటేష్ గౌడ్, అంజి, గౌడ నాయక్,ప్రేమకుమార్, యాదగిరి, గంగా ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో స్వచ్ఛత ఈ సేవా కార్యక్రమం



**వంగూరు మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో గురువారం స్వచ్ఛత ఈ సేవ కార్యక్రమంలో భాగంగా ఏక్ దిన్ ఏక్ సాత్ ఏక్ గంటె కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల కేంద్రంలోని మార్కెట్ యార్డ్ దగ్గర ఐకెపి ఈజీఎస్ గ్రామపంచాయతీ సిబ్బందితోపాటు గ్రామస్తులు పాల్గొని స్వచ్ఛత ఈ సేవ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ మల్లీపర్సన్ వర్కర్ లక్ష్మమ్మను ఘనంగా ఎంపీడీవో బ్రహ్మాచారి సత్కరించడం జరిగినది.

## కొనసాగుతున్న కంటి వైద్య శిబిరం



**తెలకపల్లి మేజర్ న్యూస్ :** తెలకపల్లి మండల కేంద్రంలో నాలుగు రోజులుగా నిర్వహిస్తున్న ఉచిత కంటి వైద్య శిబిరం కొనసాగుతుంది, రోగులు నిత్యం అధిక సంఖ్యలో పాల్గొంటూ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటున్నట్లు రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా కార్యదర్శి చీమర్ల రమేష్ రెడ్డి తెలిపారు, ఎన్నారై జగదీశ్వర్ రెడ్డి హేమలత దంపతులు సౌజన్యంతో ఏర్పాటుచేసిన ఉచిత కంటి వైద్య శిబిరం శంకర నేత్రాలయ వైద్య బృందం చేత జయప్రదంగా నడుస్తుందని ఆయన తెలిపారు, ఈనెల 29 వరకు కంటి శుక్లాల ఆపరేషన్ కోసం రోగులను గుర్తించి తగిన వైద్య సేవలు అందిస్తున్నట్లు జిల్లా కార్యదర్శి పేర్కొన్నారు, ఇంకా పరిసర గ్రామాల కు చెందిన కంటి చూపు సమస్యలతో బాధపడుతున్న వారు వెంటనే వచ్చి శిబిరం ద్వారా తగిన వైద్యం చేయించుకుని తమ కంటి చూపును మెరుగుపరచుకోవాలని జిల్లా కార్యదర్శి కోరుకున్నారు.

## హెచ్ఐవి ఎయిడ్స్ పై కళాజాత



**తెలకపల్లి మేజర్ న్యూస్ :** తెలకపల్లిమండల కేంద్రం బస్టాండ్ వద్ద గురువారం హెచ్ ఐ వి, ఎయిడ్స్ పై కళాజాత ప్రదర్శన నిర్వహించారు, జిల్లా దిశా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో స్వర మాధురి కల్చరల్ అకాడమీ కళాకారులు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఆటపాటలతో ఎయిడ్స్ నియంత్రణ గురించి ప్రజలకు అవగాహన చేశారు, కోఆర్డినేటర్ టంకర శ్రీనివాస్, డి ఆర్ పి శ్రీకాంత్ రెడ్డి, సూపర్వైజర్ రామకృష్ణ, జ్యోతి, అంబిక, ఆశా కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## షిర్డీసాయి ఆలయంలో అన్నదానం



**మక్తల్ మేజర్న్యూస్:** పట్టణ కేంద్రంలోవెలసిన షిర్డీసాయి ఆలయంలో గురువారం స్థానికులు కిరణ్ డయాగ్నొస్టిక్ సెంటర్ నిర్వాహకులు చీరాల క్రిష్ణమూర్తి, మాధవి దంపతులు అన్నదానం చేపట్టారు. అంతకుముందు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆ తర్వాత దాదాపు 300 మంది వరకు అన్నప్రసాద వితరణ చేశారు.ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు సాయి కిరణ్, డాక్టర్ సాయి కీర్తి, సాయి వర్ధన్, సుజాత టీచర్, ఆశన్న, మామిళ్ల పృథ్వీ రాజ్, విద్యా సాగర్, ఆలయ కమిటీ సభ్యులు రాము, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో చదవాలి



**మక్తల్ మేజర్ న్యూస్ :** విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో చదవాలని అయ్యప్ప డిగ్రీ కాలేజ్ కరెస్పాండెంట్ అంజిరెడ్డి, ప్రిన్సిపాల్ అనంతరెడ్డి లు అన్నారు.గురువారం కళాశాల గ్రాడ్యుయేషన్ డే సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పాల్గొని వారు మాట్లాడుతూ మారుతున్న ఉపాధిఅవకాశాలకు అనుగుణంగా నైపుణ్యాలు మెరుగు పరచుకోవాలన్నారు. విలువలతో కూడిన విద్యతోనే సార్థకత లభిస్తుందన్నారు.డిగ్రీ తో పాటు కంప్యూటర్ కోర్సు నేర్చుకుంటే తొందరగా స్థిరపడవచ్చని అన్నారు.అనంతరం ఇటీవల డిగ్రీ పాసైన 72 మంది విద్యార్థులకు పట్టాలు అందించడం తో పాటు ధ్రువీకరణ పత్రాలు, మెమెంటో లు అందించారు.ఈ కార్యక్రమం లో డైరెక్టర్స్ హరిప్రసాద్, గోవర్ధన్, రవి కుమార్,నవీన్,అధ్యాపకులు పాల్గొన్నారు.

## జీఎస్టీ సవరణలతో సామాన్యులకు భారీ ప్రయోజనం: బీజేపీ నాయకుడు మహేష్ గౌడ్



**ఊట్కూర్ మేజర్ న్యూస్ :** జీఎస్టీ సవరణల వల్ల సామాన్య, మధ్యతరగతి కుటుంబాలకు మేలు జరుగుతుందని బీజేపీ సీనియర్ నాయకుడు బిజ్వార్ మహేష్ గౌడ్ అన్నారు. గురువారం ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ, గతంలో ఉన్న నాలుగు స్లాబ్ల స్థానంలో రెండు స్లాబ్లు తీసుకురావడం, అవసరమైన అనేక వస్తువులపై పన్నులను పూర్తిగా తొలగించడం జరిగిందని తెలిపారు.కొన్ని వస్తువులపై పన్ను ఐదు శాతానికి తగ్గించడంతో పేద ప్రజలకు నేరుగా లాభం చేకూరిందని పేర్కొన్నారు. తెలంగాణలో సుమారు 3.25 కోట్ల మందికి ప్రయోజనం కలుగుతుందని, ప్రజలకు సుమారు రూ.35 నుంచి 40 వేల కోట్ల వరకు ఆదా అవుతుందని వివరించారు.నరేంద్ర మోడీ ప్రధానమంత్రి పదవి చేపట్టినప్పటి నుంచి దేశం అన్ని రంగాలలో అభివృద్ధి దిశగా సాగుతోందని అన్నారు. జీఎస్టీ తగ్గింపు సాధారణ ప్రజల ప్రయోజనార్థకమైతే కూడా కొన్ని పార్టీలు తప్పుదారి పట్టించే వ్యాఖ్యలు చేస్తున్నాయన్నారు.ఇళ్ల నిర్మాణ సామగ్రి ధరలు, రైతులు వినియోగించే పనిముట్ల ధరలు తగ్గడం వల్ల సాధారణ ప్రజలకే కాక వ్యవసాయ రంగానికీ మేలు జరుగుతుందని చెప్పారు. ప్రపంచంలోని అనేక దేశాలు ఆర్థిక మాంద్యం ఎదుర్కొంటున్న తరుణంలో పేదల సంక్షేమం దృష్ట్యా ధరలు తగ్గించడం ప్రధాని మోడీ ఆచరణీయ నిర్ణయమని గౌడ్ పేర్కొన్నారు.జీఎస్టీ వల్ల కలిగే ఈ ప్రయోజనాలను బీజేపీ కార్యకర్తలు ప్రజలకు, వ్యాపారవేత్తలకు విస్తృతంగా తెలియజేయాలని ఆయన సూచించారు.

### తెలంగాణ ప్రవేట్ ఉద్యోగల సంఘం జిల్లా అధ్యక్షులు వెంకట్ రాములు ను సన్మానించిన. ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వ్యవస్థాపకులు మంద కృష్ణ మాదిగ



**దేవరకద్ర మేజర్ న్యూస్ :** దేవరకద్ర మాజీ "ఎంపిటిసి" "తెలంగాణ ప్రైవేట్ ఉద్యోగ సంఘం" మహబూబ్నగర్ జిల్లా అధ్యక్షులు "డాక్టర్.ఉస్సేల వెంకట్రాములు" చేసే సేవ కార్యక్రమాలను గుర్తించి శాలువాతో సన్మానం చేసిన తెలంగాణ రాష్ట్ర "ఎమ్మార్పీఎస్" వ్యవస్థాపక అధ్యక్షులు "పద్మశ్రీ" అవార్డు గ్రహీత . మాన్యశ్రీ "మందకృష్ణ ..

## అడ్డాకులలో ఘనంగా దీనదయాల్ ఉపాధ్యాయ జయంతి వేడుకలు



**అడ్డాకుల మేజర్న్యూస్:** అడ్డాకుల మండల కేంద్రంలో గురువారం భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో (పూర్వ భారతీయ జన సంఘ్) హైందవ రాష్ట్ర సిద్ధాంతకర్త, ఏకత్మత మానవతా వాదం ప్రతిపాదకుడు పండిత్ దీన్ దయాల్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. పండిత్ దీనదయాల్ ఉపాధ్యాయ ఆలోచనలను స్మరించుకున్నారు. కార్యక్రమంలో అడ్డాకల్ మండల బీజేపీ అధ్యక్షుడు కందూర్ బోయ రమేష్, జిల్లా నాయకుడు గట్టు మల్లేష్ , గుడిబండ రవి ,అడ్డాకల్ రాజశేఖర్, సురేందర్, చెన్నాగౌడ్, రాచాల రంజిత్, హరికృష్ణ, గోపి, ధర్మారెడ్డి, మునుగల్చెడ్ శ్రీనివాసులు, గుడిబండ శ్రీను, రమేష్ స్థానిక బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## యూరియా కొరతపై బీఆర్ఎస్ నేతల ఆందోళన



**ఊట్కూర్ మేజర్ న్యూస్ :** మండలంలోని రైతులు యూరియా కొరతతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని బీఆర్ఎస్ పార్టీ నాయకులు విమర్శించారు. పంటల దశలో సమయానికి ఎరువులు అందక రైతాంగం ఆందోళన చెందుతోందని వారు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యం వల్లే ఈ పరిస్థితి ఏర్పడిందని మండిపడ్డారు.రైతులకు కావలసినంత యూరియాను తక్షణమే పంపిణీ చేయాలని, అలాగే అర్హులైన నిజమైన రైతులకు మాత్రమే అందేలా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. యూరియా పి.ఎ.సి.యస్ ద్వారా సరఫరా చేస్తే రైతులకు మరింత సౌకర్యంగా ఉంటుందని సూచించారు.ఈ సమస్యలపై ప్రభుత్వం వెంటనే స్పందించాలని కోరుతూ, గురువారం బీఆర్ఎస్ పార్టీ నాయకులు వ్యవసాయ అధికారి గణేశ్ రెడ్డికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ టౌన్ అధ్యక్షుడు వెంకటేష్ గౌడ్, కోరం శివరాజ్ రెడ్డి, వడ్ల గంగాధర్ చారి, చింతన్ పల్లి భాస్కర్, సుధాకర్, ఖాళీక్, సమీ, వడ్ల మోనప్పతో పాటు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఫార్మసి ఆఫీసర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులుగా ఏ.వెంకట్రామ్ రెడ్డి



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** హైదరాబాద్ లో జరిగిన తెలంగాణ ప్రభుత్వఫార్మసీ ఆఫీసర్స్ ఎన్నికల్లో నారాయణ పేట జిల్లా శాఖ అధ్యక్షులు గా ఏ.వెంకట్ రామ్ రెడ్డి ఎన్నికయ్యారు.దామరగిద్ద మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో ఫార్మసీ ఆఫీసర్ గా పనిచేస్తున్న వారు సెంట్రల్ యూనియన్ అధ్యక్షులు బత్తిని సుదర్శన్ చేతుల మీదుగా ధ్రువ పత్రం అందుకున్నారు.అలాగే జిల్లా కార్యదర్శి గా చంద్రకాంత్ రెడ్డి, కోశాధికారిగ తుల్జారామ్ లను ఎన్నుకున్నారు.

## సేవ పక్షం 2025లో భాగంగా ఘనంగా పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి మొక్కలు నాటిన భాజపా నాయకులు



**మరికల్ మేజర్ న్యూస్:** రాష్ట్ర కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో మరికల్ మండల కేంద్రంలోని స్థానిక హరిజనవాడ కమ్యూనిటీ హాల్ దగ్గర మొక్కలు నాటిన బిజెపి నాయకులు.ఈ ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు మంగలి వేణుగోపాల్ మాట్లాడుతూ పర్యవరాన్ని రక్షించడంలో మన పాత్ర కీలకమని అది రేపటి భవిష్యత్తు తరాలను కాపాడుతుందని చెప్తుతూ మొక్కలను నాటడం మన ధర్మం సాంప్రదాయమని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి గోవర్ధన్ గౌడ్ బిజెపి జిల్లా అధికార ప్రతినిధి నర్సన్ గౌడ్ జిల్లా ప్రధాన కార్యదర్శి డోకూరు తిరుపతిరెడ్డి మండల అధ్యక్షులు మంగలి వేణుగోపాల్, మాజీ మండల అధ్యక్షులు భాస్కర్ రెడ్డి, సేవాపక్షం మండల కన్వీనర్ రాజేష్ యాదవ్ ప్రధాన కార్యదర్శులు పోలేమోని రమేష్ సురేందర్, జిల్లా ఉపాధ్యక్షులు మేర్వ రాజు మాజీ ఉప సర్పంచ్ సీమ శివకుమార్ వెంకటేష్, చెన్నయ్య, ఓం ప్రకాష్,మహేష్, స్వామిగుప్తా, నరసింహ చారి, తదితరులు పాల్గొన్నారు.

## భగత్ సింగ్ చౌరస్తా పేరును కొనసాగించాలి ఎంపీ డీకే అరుణకు వినతిపత్రం ఇచ్చిన హిందూ ధార్మిక సంఘాల నాయకులు...



**మక్తల్ మేజర్ న్యూస్:**పట్టణ కేంద్రంలో హైవేపై మున్సిపాలిటీకి వెళ్లే చౌరస్తా దగ్గర కొంతమంది కావాలని పెరియార్ చౌరస్తాగా నామకరణం చేశారు .గతంలో ఇదే చౌరస్తా పేరు భగత్ సింగ్ చౌరస్తాగా ఉండేది అని అదే పేరును కొనసాగించాలని ఎంపీ డీకే అరుణకు హిందూ ధార్మిక సంఘాల నాయకులు వినతిపత్రం అందించారు.దేశం కోసం ప్రాణాలు ఇచ్చిన భగత్ సింగ్ పేరును మార్చడం ఆయనను అవమానించినట్లేనని ఎంతోమంది స్వతంత్ర ఉద్యమకారులు ,తెలంగాణ ఉద్యమకారులు , భారతదేశ సమగ్రత, ఔన్నత్యాన్ని పెంచిన వారు ఉండగా , ఏర్పాటు వాది విచ్ఛిన్న కారుడైన వాడు, రాజ్యాంగాన్ని నడి వీధిలో తగలబెట్టిన వ్యక్తి, కోట్ల మంది హిందువుల ఆరాధ్య దైవమైన శ్రీరాముని అనేక పర్యాయాలు అవమానించిన వ్యక్తి అయినా పెరియార్ పేరు పెట్టడం తీవ్రంగా తీవ్రంగా ఖండిస్తున్నామని హిందూ ధార్మిక సంఘాల నాయకులు అన్నారు.

## 14 మద్యం షాపులకు రిజర్వేషన్ ఖరారు

**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ విజయే దిర బోయి ఆధ్వర్యంలో మహబూబ్‌నగర్, నారాయణపేట జిల్లాలకు సంబందించిన (90) మద్యం షాపుల లో ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారం ఎస్టి, ఎస్సి, గౌడ సామాజిక వర్గాలకు రిజర్వేషన్ కల్పిస్తూ లాటరీ పద్దతిలో ఎస్టిలకు (03), ఎస్సీ లకు(10), గౌడ లకు (14) మద్యం దుకాణాలు రిజర్వ్ చేయడం జరిగింది. ఇట్టి మద్యం దుకాణాల కాలపరిమితి తేదీ 01.12.2025 నుంచి 30.11.2027 వరకు ఉంటుంది ఎక్సైజ్ అధికారులు తెలిపారు ఈ కార్యక్రమంలోజిల్లా ఎక్సైజ్ అధికారి ఎం.సుధాకర్,తదితరులు పాల్గొన్నారు.

## శిశుగృహాను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి



**మహబూబ్‌నగర్, మేజర్ న్యూస్:** శిశుగృహ పిల్లలకు తల్లిలా ప్రేమను పంచాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి సూచించారు. కలెక్టర్ విజయేందిర బోయి గురు వారం శిశుగృహాను ఆకస్మి కంగా తనిఖీ చేశారు. అక్కడి పరిసరాలను పరిశీలించారు. పిల్లల హెల్త్ విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని సిబ్బందిని ఆదేశించారు. ఒక్కోక్కరికి చిన్నారి హెల్త్ ప్రొఫైల్ పరిశీలించారు. వయస్సు వారిగా పిల్లలని వేరుచేసివారి గ్రోత్‌పై మానిటరింగ్ చేయాలని సూచించారు. బరువు తక్కువ ఉన్నచిన్నారులకు స్పెషల్‌డైట్ ఇవ్వాలన్నారు. పిల్లల బట్టల విషయంలో మరింత శ్రద్ధ పెట్టాలని ఆదేశించారు. ఇంటి వాతావరణంలో పిల్లలను పెంచాలని, ప్రత్యేకగా ఏర్పాటు చేసిన పార్కులో పిల్లలను ఆడించాలని చెప్పారు. శిశుగృహ చిన్నారులకు అవసరమైన సౌకర్యాల కోసం నిధులు సమకూరుస్తానని చెప్పారు. అనంతరం స్టేట్‌హెూం ప్రాంగణంలో నిర్మిస్తున్న చిల్డ్రన్ హెూమ్ భవన నిర్మాణ పనులను, మరమ్మత్తులు చేసిన మీటింగ్ హాల్ పనులను పరిశీలించారు. ప్రాంగణంలో పాతబడిపోయిన అర్బన్, రూరల్ సిడిపిఓ ఆఫీసుల గురించి ఆరా తీశారు. కలెక్టర్ వెంట డిడబ్ల్యుఓ జరీనా బేగం, సీడీపీఓ శైల శ్రీ, డిసిపిఓ నర్మద, చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ రాములు, శిశుగృహ సిబ్బంది ఉన్నారు.

## అంబేద్కర్ ఓవర్ సీస్ పథకానికి దరఖాస్తులు : ఎస్సీ డీడీ సునీత

**పాలమూరు మేజర్‌న్యూస్:** 2025–26 ఏడాదికిగాను అంబేద్కర్‌ఓవర్సీస్ పథకానికి దరఖాస్తు చేసుకోవాలని షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ డిప్యూటీ డైరెక్టర్ డీ.సునీత గురువారం ఒక ప్రకటనలో కోరారు. తేదీ 19 –11– 2025 వరకు దరఖాస్తు చేసుకునే అవకాశం ఉందని, జిల్లాలోని అర్హులైన ఎస్సీ విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని ప్రకటనలో పేర్కొన్నారు. వివరాలకు 8121591954, 7730909838 రమేష్ నెంబర్లను సంప్రదించాలని కోరారు.

## వ్యాక్సిన్‌ల రూపకల్పనలో ఫార్మసిస్టుల పాత్ర అనిర్వచనీయమైనది

### - పీయూవీసీ ప్రొఫెసర్ జిఎన్ శ్రీనివాస్



**మహబూబ్‌నగర్ పియూ మేజర్‌న్యూస్:** గురువారం పాలమూరు యూనివర్సిటీ ఫార్మసీ కాలేజీ ఆడిటోరియంలో ప్రపంచ ఫార్మసిస్ట్ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా ఉపకులపతి ఆచార్య జీఎం శ్రీనివాస్ హాజరై జ్యోతి ప్రజ్వల చేసి కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ, వ్యాక్సిన్ల రూపకల్పనలో ఫార్మసిస్టులు ముఖ్య భూమిక పోషిస్తారని, డాక్టర్స్‌కు మరియు పేషెంట్స్‌కు వారదులుగా ఫార్మసిస్టులు పనిచేస్తారని అన్నారు.సమాజాన్ని పట్టిపీడిస్తున్న దీర్ఘకాలిక వ్యాధుల నిర్మూల నిర్మూలనలో నిరంతరం పనిచేస్తారని అన్నారు. రిజిస్ట్రార్ ఆచార్యపూస రమేష్ బాబు మాట్లాడుతూ ,తెలంగాణ రాష్ట్రంలో మహబూబ్నగర్ ఫార్మ హబ్ గా అవతరించబోతుందని, తద్వారా ఉద్యోగ అవకాశాలు మెరుగవుతాయని అన్నారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ జె.రామ్మోహన్ మాట్లాడుతూ ,ఫార్మసిస్టులు డాక్టర్లకు వెన్నెముకగా వ్యవహరిస్తారని, కొత్త కొత్త మందుల ఆవిష్కరణలో ఫార్మసిస్టుల పాత్ర ముఖ్యమైనదని అన్నారు. సీనియర్ మేనేజర్ దీప్తి మల్టీ నేషనల్ కంపెనీ లలో క్లినికల్ రంగం లో ఫార్మసిస్ట్ లకు ఉద్యోగ అవకాశాలు ఉంటాయని అన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ రవి కాంత్ ,విభాగాధిపతి డాక్టర్ ప్రభాకర్ రెడ్డి ,అధ్యాపకులు డాక్టర్ అశోక్ కుమార్ ,డాక్టర్ చిన్నా దేవి ,డాక్టర్ తరుణ్ ,డాక్టర్ సోమేశ్ ,డాక్టర్ సిలాస్ ,డాక్టర్ సురేష్ ,డాక్టర్ సుస్మిత ,విద్యార్థిని విద్యార్థులు అధిక పాల్గొన్నారు.

# పేదల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం

### - నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవి, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ



**చారకొండ: మేజర్ న్యూస్ :** పేదల సంక్షేమం నాగర్కర్నూల్ ఎంపీ మల్లు రవి, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అన్నారు. గురువారం మండలంలోని సిరసనగండ్ల సీతారామచంద్రస్వామి ఆలయంలో ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ సీతారాములను దర్శించ కొని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ చైర్మన్ దేరం రామశర్మ, ఈవో స్వర్గం ఆంజనేయులు ఎంపీ మల్లురవి, ఎమ్మెల్యే వంశీకృష్ణను శాలువతో సన్మానించారు. అనంతరం మండలంలోని సిరసనగండ్లలో మినీ గ్రంథాలయ నూతన భవణ నిర్మాణానికి భూమి పూజ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యే డాక్టర్ చిక ఎక్కడు వంశీకృష్ణ మాట్లాడారు. గత 10 సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో అభివృద్ధి సంక్షేమ పథకాల అమలులో పూర్తిగా వైఫల్యం చెందిందని వారు విమర్శించారు. 22 నెలల ప్రజా పాలనలో పేదలకు రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసి ఆదుకున్న ఘనత సీఎం ఎనుముల రేవంత్ రెడ్డి కి దక్కుతుందని అన్నారు. గత 10 ఏళ్లుగా కొత్త రేషన్ కార్డులు ఇవ్వలేదని ప్రస్తుతం అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. గ్రామాల్లో సీసీరోడ్లు, రహదారుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకొంటుందని అన్నారు. రాష్ట్రం లో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక ప్రతిపక్షాలు ప్రభుత్వంపై లేనిపోని ఆరోపణలు చేస్తున్నాయని అన్నారు. మన ప్రాంతానికి చెందిన ఎనుముల రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి కావడం అదృష్టమని వారి సహకారంతో చారకొండ మండలాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని అన్నారు. సీరసనగండ్ల సీతారామచంద్రస్వామి ఆలయాముల్లో ఇళ్లు కూల్చి వేతకు గురైన బాధితులకు 290 సర్వే నంబర్ లో లో ఇంటి స్థలాల కోసం భూమి పూజ చేశారు. బాధితులకు ఇంటి స్థలంలో పాటు ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చి ఆద కుంటామని అన్నారు. కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ మామిళ్ల విష్ణువర్ధన్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేందర్ రెడ్డి, కల్వకుర్తి ఆర్టీవో జనార్దన్ రెడ్డి, ఎంపీడీవో శంకర్ నాయక్, డిప్యూటీ తహసీల్దార్ విద్యాదరిరెడ్డి, అచ్చంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుండె వెంకట్ గౌడ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జమ్మికింది బాల్ రాం గౌడ్, కాంగ్రెస్ జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి జైపాల్, డీసీసీ ప్రధాన కార్యదర్శులు మహేందర్. బాలరాజు, మండల కాంగ్రెస్ యూత్ ప్రసిడెంట్ గణేష్ గౌడ్, ఎన్ఎస్యూఐ మండల అధ్యక్షుడు గోరేటి శివ, మండల కాంగ్రెస్ సర్కింగ్ ప్రసిడెంటులు పానుగంటి అంజయ్య, అనిశెట్టి నాగేంద్ర, మాజీ ఎంపీటీసీ నరసింహరెడ్డి, పీఏసీఎస్ మాజీ చైర్మన్ కడారి వెంకటయ్యయాదవ్, మాజీ సర్పంచ్ ప్రశాంత్ నాయక్, రంగినేని శ్రీపతిరావు. లక్ష్మయ్యగౌడ్, సురేందర్ రెడ్డి, రమేష్ రెడ్డి, సందీప్ రెడ్డి, గుండె శివ గౌడ్ సిదార్రెడ్డి, రూప్సింగ్, శ్రీను.ఎముల రవి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్లు పెంచాలి

### - నవంబర్‌లో ఛలో హైదరాబాద్, పెన్షన్ దారుల మహాగర్జన
### - పద్మశ్రీ మంద కృష్ణ మాదిగా



**దేవరకద్ర మేజర్ న్యూస్ :** ఈరోజు వికలాంగుల హక్కుల పోరాట సమితి మరియు చేయూత పెన్షన్ దారుల ఆధ్వర్యంలో శ్రీనివాస్ గార్డెన్‌లో దేవరకద్ర నియోజకవర్గ సన్నాహక సదస్సుజరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన వికలాంగుల హక్కుల పోరాట సమితి . ఎం.ఆర్.పి.ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగహాజరై మాట్లాడుతూ వృద్దులకు, వితంతువులకు, ఒంటరి మహిళలకు 4000/–మరియు వికలాంగులకు 6వేలుపెన్షన్‌ఇస్తానని చెప్పిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇవ్వకుండా మోసం చేశాడని అన్నారు.2023 ఎన్నికల సమయంలో వికలాంగుల పెన్షన్ 6 వేలు, మిగితా చేయూత పెన్షన్ దారుల పెన్షన్ రూ4వేలకు పెంచుతామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి . బహిరంగంగా హామీ ఇచ్చారు. ఈ నెల ఓటు వేయండి,వచ్చే నెల నుండే పెన్షన్ తీసుకోండని మాట్లాడిన రేవంత్ రెడ్డి ఓటువేశాక ముఖ్యమంత్రి అయి పెన్షన్ దారులందర్నీ ఘోరంగా మోసం చేశాడని విమర్శించాడు. రేవంత్ రెడ్డి చేసిన మోసం గురించి ప్రతిపక్షాలు కూడా మాట్లాడకుండా చేయూత పెన్షన్ దారులకు అన్యాయం చేస్తున్నాయని అన్నారు. 50 లక్షల పెన్షన్ దారుల పక్షాన వికలాంగుల హక్కుల పోరాట సమితి మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి పోరాటం చేస్తుందని అన్నారు.వెంటనే 4000 /-6000 /- పెంచి ఇవ్వాలనిఅదేవిధంగా కొత్త పెన్షన్ దారులకు వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశాడు.పెన్షన్లు పెంచకపోతే చలో హైదరాబాద్ నవంబర్ లో పరేడ్ గ్రౌండ్ లో లక్షలాది మందితో మహా గర్జన నిర్వహిస్తున్నామని అన్నారు. విహెచ్‌పిఎస్. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అల్లపల్లి నరేందర్, విహెచ్పిఎస్ జాతీయ ఉపాధ్యక్షులు బి.కె నరసింహం, ఎంఆర్‌పిఎస్ జాతీయ అధికార ప్రతినిధి జిల్లా ఇంచార్జి.బొర్ర బిక్షపతి మాదిగ, రాష్ట్ర కార్యదర్శి .జిల్లా కొ ఇంచార్జి. భైరపోగు శివకుమార్ మాదిగ దేవరకద్ర నాయకుడు బాలరాజు మాదిగ మండలం ఇంచార్జి మట్టం పారిజాత, మండలం అధ్యక్షులు వెంకటేష్, శ్రీలక్ష్మి, కొండ తిరుపతయ్య, %వీ% ఆంజనేయులు, మాధవ్ రెడ్డి, వెంకటమ్మ, కృష్ణ రెడ్డి, వెంకట్రాములు, జైపాల్‌రెడ్డి, నాగన్న, శ్రీరాములు, దగ్గుల బాలరాజు, యాదయ్య పాల్గొన్నారు.

## నూతన ఎస్సైనీ సన్మానించిన పిఎసిఎస్ చైర్మన్



**శ్రీరంగాపూర్ మేజర్‌న్యూస్:** ఇటీవలే శ్రీరంగాపూర్ మండలానికి నూతనంగా నియమితమై బాధ్యతలు స్వీకరించిన ఎస్సై హిమబిందును శ్రీరంగాపూర్ మండలం సింగల్ విండో చైర్మన్ జగన్నాథం నాయుడు కలిసి శాలువాతో సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్సై హిమబిందు మాట్లాడుతూ శాంతి భద్రతల పట్ల మండల పరిధిలోని ప్రజలు సహకరించాలని,చట్ట విరుద్ధమైన కార్యక్రమాలు ఎవరు చేయకూడదని, చట్టానికి అనుకూలంగా నడుచుకోవాలని కోరారు. అన్ని గ్రామాల ప్రజలు మరియు నాయకులు సైబర్ క్రైమ్ ల నుండి జాగ్రత్తగా ఉండాలని తెలియజేశారు. మండలంలో శాంతియుతమైన వాతావరణంలో గడపాలని కోరారు. ఈ కార్యక్రమంలో సింగల్ విండో చైర్మన్ జగన్నాథం నాయుడు తో పాటుగా నాగసానిపల్లి మాజీ సర్పంచ్ డాక్టర్ ఆంజనేయులు, జానంపేట మాజీ సర్పంచ్ వెంకటేశ్వర్ రెడ్డి, మాజీ సింగల్ విండో చైర్మన్ సుదర్శన్ రెడ్డి, కృష్ణయ్య, శ్రీనివాస్ గౌడ్, చంద్రయ్య రామకృష్ణ, మేస్త్రి కృష్ణ, తెలుగు కృష్ణయ్య, వెంకటేష్ యాదవ్ ,వెంకటేష్, సూర్యవంశం బాలరాజు, అర్జున్ యాదవ్ ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొనడం జరిగింది.


## విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో

పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

మహబూబ్‌నగర్ జిల్లా : హన్వాడ, భూత్పూర్, కౌకుంట్ల, మిడ్జిల్, జడ్చర్ల, రాజాపూర్, మూసాపేట

వనపర్తి జిల్లా : వనపర్తి, రూరల్, కొత్తకోట, అమరచింత, పాన్‌గల్, ఖిల్లఘణపురం,

నాగర్‌కర్నూల్ జిల్లా : బల్మూర్, మన్ననూర్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, తాడూరు, తిమ్మాజిపేట, అమ్రాబాద్

జోగులాంబగద్వాల జిల్లా : ఇటిక్యాల, ఎర్రవల్లి, ఉండవెల్లి, వడ్డేపల్లి, గట్టు

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.

సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు

8008622757